
# తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిరిపోతు శ్రీరాములు కు ఘన సన్మానం

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లోని ఆందోళన మైసమ్మ అమ్మవారి సన్నిధిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి దేవరకొండ పట్టణ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ మాజీ అధ్యక్షులు సిరిపోతు శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.?ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మాట్లాడుతూ, గత సంవత్సర కాలంగా సిరిపోతు శ్రీరాములు తమకు అప్పగించిన బాధ్యతలను అత్యంత నిబద్ధతతో, సంపూర్ణంగా పూర్తి చేశారని కొనియాడారు. చేనేత రంగం అభివృద్ధి కోసం, ఐక్యవేదిక బలోపేతం కోసం ఆయన చేసిన కృషిని గుర్తించి, రాపోలు వీర మోహన్ ఆయనను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను బహుకరించారు.?ఈ సందర్భంగా సిరిపోతు శ్రీరాములు మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. భవిష్యత్తులో కూడా చేనేత ఐక్యవేదిక లక్ష్యాల సాధనలో, తమ బాధ్యతలకు సంపూర్ణ న్యాయం చేకూర్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని ఆయన ఉద్ఘాటించారు.




# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ జీవో అమలు చేయాలి:

## దేవరకొండలో జర్నలిస్టుల నిరసన

**దేవరకొండ నీలగిరి వార్త**

జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించే విషయంలో ప్రభుత్వం మరియు విద్యాశాఖ అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, సోమవారం దేవరకొండ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీ యు డబ్ల్యూ జే ఐ జే యు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.?ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు మరియు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ... పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా, జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీకి సంబంధించిన సర్క్యులర్‌ను విద్యాశాఖ ఇప్పటికీ విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నా, క్షేత్రస్థాయిలో అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.?వెంటనే సంబంధిత జీవోను విడుదల చేసి, జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని దేవరకొండ ఎంఈఓ మాతృ నాయక్ కి అందజేశారు. సమస్యను తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఎంఈఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.




# పాఠశాలల్లో మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ: సర్పంచ్ దున్నా శ్రీనివాస్.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పనకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని పిఎస్ కాలనీ స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందించిన వర్క్ బుక్స్ ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు ప్రతి పాఠశాలకు ఆట వస్తువులు పంపిణీ చేస్తుందని మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం అల్పాహారము సాయంత్రం స్నాక్స్ అందజేస్తుందని తెలిపారు. మెస్ చార్జీలు పెంచుతూ విద్యకు అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిందని తెలిపారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు నియోజకవర్గంలో ఉన్న పాఠశాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పాఠశాలకు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారని తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు, ఉపాధ్యాయురాలు నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ పలాల అమలకు కృషి చేసిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ : చైర్

**నడిగూడెం నీలగిరి వార్త ప్రతినిధి :**

రాజ్యాంగంలో కల్పించిన హక్కులను అమలకు కృషిచేసిన మహానీయుడు మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్ ల ఆధ్వర్యంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఉప ప్రధానిగా, మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా పని చేసి బడుగు బలహీన వర్గాల హక్కులకు భంగం కలగకుండా బాసటగా నిలిచారని జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు.ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ యువతి యువకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ లను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు., ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత పనిచేయాలని ఆయన ఆదర్శాలను వాడ వాడనా ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్, గురుకుల వైస్ ప్రిన్సిపల్ విజయశ్రీ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర నాయకులు ఏపూరి పర్వతాలు, గంటెపంగు నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ జాన్, దళిత బహుజన సంఘాల నాయకులు దున్న సుధాకర్. పాతకోట్ల శ్రీను, దాసరి శ్రీను, దున్న నాగరాజు,నాగవరపు రాము. గుండు శ్రీను. దున్నా దినేష్.దున్నా సందీప్.ఎమ్మార్పీఎస్ నడిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు దున్నా వంశీ మాదిగ. ఎమ్మెస్ ఎఫ్ నాయకులు గంటే పంగు అమృత్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఓటూ కాంగ్రెస్ పార్టీ ఆస్తి

## ఓటరు నమోదుపై దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ దిశానిర్దేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గంలోని దేవరకొండ మండలం మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్‌ఏ లు), ముఖ్య నాయకులు, కార్యకర్తల కోసం పట్టణంలోని పీపీఆర్ ఫంక్షన్ హాల్‌లో 'ఓటర్ల సవరణ అవగాహన సదస్సు' (ఎస్ఐఆర్ ) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ హాజరయ్యారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ:బీఎల్‌ఏ ల బాధ్యత: ప్రతి ఓటును కాపాడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ బీఎల్‌ఏ లపై ఉందని, ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు.క్షేత్రస్థాయి పరిశీలన: ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత పేర్లను నమోదు చేయడంతో పాటు, తప్పులను సరిదిద్దాలని సూచించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ: ఓటు అనేది పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఓటు లేకపోతే సంక్షేమ పథకాలు అందడం కష్టమవుతుందని గుర్తు చేశారు. బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించే ప్రయత్నం చేస్తోందనే అనుమానాలు ఉన్నాయని, అప్రమత్తంగా ఉండి అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాపాడాలని కోరారు.వలస ఓటర్లపై ప్రత్యేక శ్రద్ధ: ఉపాధి, విద్యాభ్యాసం కోసం వలస వెళ్లిన వారి ఓట్లు తొలగిపోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.అఖిల భారత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఎస్ఐఆర్ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని, ఆ స్ఫూర్తితోనే తాను ప్రతి బూతును పర్యవేక్షిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం, ఎస్ఐఆర్ కార్యక్రమంలో వేగవంతంగా పనిచేస్తున్న బీఎల్‌ఏ లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నాయిని జమున మాదవరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ తబుస్సు, దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి రైస్, నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, నియోజకవర్గం ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ కొర్ర రాంసింగ్, దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, వివిధ స్థాయిల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు



# మూగజీవాల పట్ల మృత్యుపాషాలైన కరెంటు తీగలు







## నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ సంఘటన

## సరైన పర్యవేక్షణ లేక తరచూ ప్రమాదాల బారిన పడుతున్న మూగ జీవాలు

## షాద్‌నగర్ పాత జాతీయ రహదారి వద్ద కరెంటు తీగ తెగిపడి పాడి ఆవు మృతి

## విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్ జులై 06**

షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా: షాద్‌నగర్ పట్టణంలోని పాత జాతీయ రహదారి (ఎన్‌హెచ్-44) పక్కన కరెంటు తీగ తెగిపడి ఒక పాడి ఆవు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ఘటన తీవ్ర ఆందోళన కలిగించింది. ఈ ప్రాంతం నిత్యం వాహనాలు, పాదచారులు అధిక సంఖ్యలో రాకపోకలు సాగించే రద్దీ ప్రాంతం కావడంతో, ఈ ఘటన మరింత ఆందోళనకు గురిచేస్తోంది.స్థానికుల కథనం ప్రకారం, తెగిపోయిన విద్యుత్ తీగ నేలపై పడటంతో అక్కడ సంచరిస్తున్న పాడి ఆవు విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందిందనీ. ఈ ఘటనలో మూగజీవం ప్రాణం కోల్పోవడం బాధాకరమని. అదే సమయంలో అక్కడ మనుషులు ఉన్నట్లయితే పెద్ద ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉండేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై స్థానికులు పలుమార్లు ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్ల గురించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెబుతున్నారు.ఈ ఘటనకు గల కారణాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి,అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఈ ప్రాంతం నిత్యం వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగించే అత్యంత రద్దీ ప్రాంతం. ఇలాంటి ప్రదేశంలో కరెంటు తీగలు తెగిపడి నేలపై పడటం అత్యంత ప్రమాదకరమని స్థానికులు చెబుతున్నారు. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో మనుషుల ప్రాణనష్టం జరగలేదు. అయితే అదే సమయంలో అక్కడ జనసంచారం లేదు కాబట్టి సరిపోయింది ఒకవేళ ఎవరైనా ఉంటే పరిస్థితి ఎంత విషాదకరంగా ఉండేదో ఊహించడానికే భయంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే బాధిత రైతుకు తక్షణమే న్యాయమైన పరిహారం అందించాలని, షాద్‌నగర్ పట్టణంలోని పాత జాతీయ రహదారి పరిసరాల్లో ఉన్న విద్యుత్ లైన్లను అత్యవసరంగా పరిశీలించి, పాతబడ్డ తీగలు, స్తంభాలను మార్చి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## స్వగ్రామానికి ఎన్ఆర్ఐ కానుక..రామడుగులో వైకుంఠ రథం ప్రారంభం:

రామడుగునీలగిరి వార్త

సేవతోచిరస్మరణీయంగా తల్లిదండ్రుల పేరు. కీర్తిశేషులు తోట బుచ్చమ్మ వెంకటయ్య జ్ఞాపకార్థం కుమారుడు తోట సత్యం మరో ముందడుగు స్వగ్రామంపై మమకారం, సమాజ సేవపై అంకితభావంతో ముందుకు సాగుతున్న ఎన్ఆర్ఐ తోట సత్యం తన తల్లిదండ్రులు కీర్తిశేషులు తోట బుచ్చమ్మ, వెంకటయ్య జ్ఞాపకార్థం రామడుగు మండలంలో వైకుంఠ రథాన్ని సర్పంచ్ మోహిజ్ సమక్షంలో ఉచితంగా గ్రామ పంచాయతీకి ఆదివారం అందజేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అంతిమ సంస్కారాల నిర్వహణలో తోడ్పాటునందించాలనే ఉద్దేశంతో ఈ సేవను అందుబాటులోకి తీసుకొచ్చారు.ప్రజలకు ఉచితంగా లేదా అత్యంత అందుబాటు సేవగా వైకుంఠ రథాన్ని వినియోగానికి అందుబాటులో ఉంచనున్నట్లు తోట సత్యం తెలిపారు.విదేశాల్లో ఉన్నప్పటికీ స్వగ్రామ ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో తోట సత్యం పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిరుపేదలు, వృద్ధులు, ఆపదలో ఉన్న కుటుంబాలకు నిరంతరం చేయూతనందిస్తున్నారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు నెలకు రూ. 2,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ వారి జీవనోపాధికి భరోసాగా నిలుస్తున్నారు. ఆయన సేవా కార్యక్రమాలు స్థానికుల ప్రశంసలు అందుకుంటున్నాయి.ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సామాజిక సేవకులు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను చేపడుతున్న తోట సత్యంను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహిజ్ ఉప సర్పంచ్ పెందోట రాజు చారిటీ సభ్యులు నాగి శేఖర్ శ్రీనివాస్ చందా అనిల్ అశోక్ కర్ణ శ్రీనివాస్ సిరిగిరి వెంకటేష్ అశోక్ నాయకులు, గ్రామస్థులు, వివిధ సంఘాల ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మొక్కలు నాటుదాం..

### వృక్షాలుగా పెంచుదాం

నీలగిరి వార్త



మండలం పన్నూర్ గ్రామపం చాయతీలో ఘనంగా వన మహో త్సవంలో భాగంగా పర్యావరణ పరిరక్షణ ఎంపీడీఓ శైలజ రాణి, సర్పంచ్ చిందం మహేష్ మొక్కలు నాటారు. పన్నూర్ గ్రామపంచాయతీ ఆవర ణంలో సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్య ంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీఓ శైలజ రాణి హాజరై పంచాయతీ ఆవరణలో స్వయ ంగా మొక్కలు నాటారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. రోజురోజుకు పెరుగుతు న్న కాలుష్యాన్ని నియంత్రించి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని, ఆమె పిలుపు నిచ్చారు.అనంతరం సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడు తూ, వన మహోత్సవం వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందుతుందన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం తమ బాధ్యతగా భావించాలని, గ్రామస్తుల కు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రామగిరి ఈసీ (ఈ సి) మౌనిక, రామగిరి టీఏ (టి ఎ) అఖిల, పన్నూర్ కార్యదర్శి ప్రేమలత గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రదీప్, అరుణ, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ జూలై 06నీలగిరి వార్త

కరీంనగర్ నగరంలోని తీగలగుట్టపల్లిలో ఉన్న మేయర్ క్యాంపు కార్యాలయంలో భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కాశ్మీర్ సంపూర్ణ విలీనం, దేశ సమగ్రత కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యువత మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, యువమోర్చా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులర్పించారు.



## శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన సేవలు, త్యాగం మరువలేనన్నారు

హుజురాబాద్ టౌన్, జూలై 06నీలగిరి వార్త

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు, మహనీయులు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం చేసిన సేవలు, త్యాగం మరువలేము బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను నిర్వహించారు.. ముందుగా శామ ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించచారు "ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం" ఉండాలనే లక్ష్యంతో అహర్నిశలు పోరాడిన గొప్ప దేశభక్తుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని దేశ సమగ్రతను కాపాడటంలో శ్యామా ప్రసాద్ చేసిన పోరాటం, ప్రాణత్యాగం భారత రాజకీయ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలకు అనుగుణంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దేశ సమగ్రత కోసం, జమ్మూ కాశ్మీర్‌లో ప్రత్యేక రాజ్యాంగం ఉండకూడదని (ఏక్ దేశ్ మే దో నిషాన్, దో విధాన్, దో ప్రధాన్ నహీ చలేంగే) పోరాటం చేస్తూ 1953 జూన్ 23న ఆయన కస్టడీలో ప్రాణాలు అర్పించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ కన్న కలలను , ఆశయాలను మోడీ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఆ దిశలోనే ఆర్టికల్ 370 రద్దు చేసి మోడీ ప్రభుత్వం డాక్టర్ శ్యామ ప్రసాద్ కు జయంతి వేడుకలు నిర్వహించనున్నారు ఈ కార్యక్రమంలో కార్యక్రమ జిల్లా కో కన్వీనర్ పట్టణ మాజీ అధ్యక్షులు గంగిశెట్టి రాజు పట్టణ కన్వీనర్స్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్ తూముల శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టిప్రభాకర్ రిటైర్డ్ వీవశీ వీరస్వామి సీనియర్ నాయకులు గూటం అశోక్ రెడ్డి కొలిపాక శ్రీనివాస్ నరాల రాజశేఖర్ యాంసాని శశిధర్ అంకతి శ్రీనివాస్ బోరగాల సారయ్య గంట సంపత్ కొయ్యడ శ్రీనివాస్ కొలిపాక వెంకటేష్ కొడిమ్యాల పవన్ మంచికట్ల మురళి బోడిగే రాధ ఇల్లందుల ప్రణీత్ యాట రాజేష్ నీలం రవీందర్ మునిగంటి నాగరాజు ఐత సందీప్ మొలుగురీ అపర్ణ నగేష్ కుసుమ సమ్మయ్య పబ్బ రజినీకాంత్ దాసరి వీరయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిలో 19 వినతులు స్వీకరణ.. త్వరితగతిన పరిష్కరించాలి

### కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్ జూలై 06నీలగిరి వార్త

కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ డివిజన్ల నుంచి వచ్చిన ప్రజల వినతులు, దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 19 దరఖాస్తులు అందగా, టౌన్ ప్లానింగ్‌కు 12, ఇంజినీరింగ్‌కు 4, రెవెన్యూ, సానిటేషన్, ఇందిరమ్మ విభాగాలకు ఒక్కో దరఖాస్తు చొప్పున నమోదయ్యాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ప్రతి దరఖాస్తును త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అయాజ్, డిప్యూటీ కమిషనర్ ఖాధర్ మోహియోద్దిన్, డీసీపీ బషీరొద్దిన్, ఏసీపీ వేణు, శ్రీధర్, డీఈ లచ్చిరెడ్డి, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాం...

### మంత్రి గడ్డం వివేకానంద

నీలగిరి వార్త , మంచిర్యాల :

రాష్ట్రంలోని ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగార గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు మండల కేంద్రంలో మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని 143 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని అర్హులైన పెంకుటిల్లు ఉన్నవారికి సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని రేషన్ కార్డులు జారీ చేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి డి వీణ సర్పంచ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన

### -సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్

కమాన్ పూర్ నీలగిరి వార్త జులై .06

పెద్దపల్లి జిల్లాఅంతార్గం మండలం మర్ మర్ గ్రామంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సహకారంతో సర్పంచ్ సిసి రోడ్డులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఎలక్షన్ లో ప్రజలకు, అంటే కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఏ కులం వారికి ఏ సమస్య ఉన్న, ఇచ్చిన మాటకు కట్టుబడి ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారం చేయడం జరుగుతుంది. ప్రతి ఏటా ముస్లిం మైనార్టీలు పీర్ల పండుగ జరుపుకోవడం జరుగుతుంది. వర్షాకాలం వచ్చిందంటే పీర్ల గుడి వద్దకు వెళ్లాలంటే ముస్లిం మైనార్టీ సోదరులకు వెళ్లడానికి దారితో అనేక ఇబ్బందులు ఎదుర్కోవడంజరుగుతుందనిముస్లిం మైనార్టీలు వారి సమస్యను తెలిపిన వెంటనే దీనిని గ్రహించినటువంటి సర్పంచ్ ముస్లిం మైనార్టీలకు ఇబ్బందులు తొలగించడానికి సిసి రోడ్డును నిర్మాణం చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగానే ఎన్ ఆర్ జీ ఎస్ నిధులతో ఐదు లక్షల సిసి రోడ్డు మెయిన్ రోడ్ నుండి పీరీల మజీద్ గుడి వద్దకు రోడ్ ప్రారంభించడం జరిగిందని, రాబోయే కాలంలో గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను తక్షణమే పరిష్కారం చేస్తానని ప్రజలకు గ్రామ సర్పంచ్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప-శ్రీనివాస్, మాజీ ఎంపిపి ఉరిమెట్ల రాజలింగం, మాజీ సర్పంచ్ బాధారవేణి స్వామి, మైనార్టీ సోదరులు మాజీ వార్డు సభ్యులు ఎండి శంషుద్దీన్, ఎండి ముజ్జు, గ్రామ ప్రజలు మాదాసు శ్రీనివాస్, వినయ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రామడుగు మండల కేంద్రంలో గౌడ సభ్యులకు కటమయ్య కిట్స్ పంపిణీ:

రామడుగునీలగిరి వార్త

రామడుగు మండల కేంద్రంలో గౌడ కుటుంబ సభ్యులకు కటమయ్య కిట్స్ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.కిట్స్ పంపిణీలో జాప్యం జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హులైన గీత కార్మికులకు కిట్స్ పంపిణీ చేయాలని ఆదేశించారు. దీనికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నకి మరియు జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తాళ్ళపెల్లి శ్రీను అన్న కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గౌడ కులస్తులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లకు ప్రత్యేక ధన్యవాదాలు గీత కార్మికులు తెలిపారు.గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ నాయకులు అనుపురం పరుశురాం గౌడ్ అనుపురం శ్రీనివాస్ పూరేళ్ళ శేఖర్ పూరేళ్ళ రవీందర్ సంఘం అధ్యక్షులు గోనేపెల్లి రాజయ్య పెద్ద మనుషులు అనుపురం రాజయ్య పూరేళ్ళ తిరుపతి గుర్రం శ్రీకాంత్ పూరేళ్ళ మనోజ్ గోనెపల్లి పరుశురాం అనుపురం శంకర్ మూల శ్రీనివాస్ మరియు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో బిఎల్ వోలకు పూర్తి సహకారం అందించాలి

### - జిల్లా గ్రామీణ అభివృధి అధికారి బి.దాత్తరవు

నీలగిరి వార్త ,ఆసిఫాబాద్,06 జూలై 2026:

ఆసిఫాబాద్ జిల్లాలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడానికి గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన గ్రామ సంస్థ కార్యదర్శులు, సమన్వయకర్తలు, క్షేత్ర సహాయకులు ప్రతి గ్రామంలో బూతు స్థాయి అధికారులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి.దాత్తరావు ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో బూతు స్థాయి అధికారులు చేస్తున్న ఇంటింటి సర్వే, ఓటరు వివరాల పరిశీలన, సవరణలు, కొత్త ఓటర్ల నమోదు పనుల్లో గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రక్రియను సకాలంలో, పారదర్శకంగా పూర్తి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రత్యేక ఓటరు జాబితా సవరణ విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి హెచ్చరించారు. ఈ మేరకు కాగజ్‌నగర్ మండలంలోని గ్రామ సంస్థల్లో పనిచేస్తున్న ఆరుగురు గ్రామ సంస్థ కార్యదర్శులను విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు తక్షణమే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు.సస్పెండ్ అయిన గ్రామ సంస్థ కార్యదర్శులు: 1. ముద్రడి రాజేశ్వర్ -- వంజరి 2. బిక్కుమై దేవన్ -- మోసం 3. పోతు భీములు -- కొయ్యగూడ 4. గిరి -- కొయ్యగూడ 5. సోగాల శ్రీనివాస్ -- అంకుసాపూర్ 6. అలకం అత్రం -- గొంది ఈ సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రతులను జిల్లా కలెక్టర్, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మరియు సంబంధిత అధికారులకు పంపినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. దాత్తరావు తెలిపారు.

# బాబు జగ్జీవన్‌రామ్ 40వ వర్ధంతి

## ఘనంగా నివాళులర్పించిన నాయకులు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్: భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ దళిత ాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని నేరేడ్మెట్ ఎస్సీఆర్పీ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు, సొసైటీ సభ్యులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ సామాజిక న్యాయం, సమానత్వం, వెనకబడిన ర్గాల అభ్యున్నతి కోసం చేసిన సేవలు దేశానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యుల పగిడిపల్లి శ్రీనివాస్, గంగాధరి కృష్ణ, ఎలిమేల జ్ఞానేశ్వర్, జంగిలి శివకుమార్, మధ్యల సుధాకర్, బండ మల్లేష్, సంతోష్ గౌడ్, విజయ్ కుమార్, యాదగిరి, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానికులు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.







# బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల నిర్లక్ష్యంపై ఆగ్రహం

## ప్రభుత్వం, మున్సిపల్ అధికారుల వైఖరిని ఖండించిన అంబేద్కర్ భవన్ కమిటీ

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 40వ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి పరిసర ప్రాంతాల్లో ఉన్న ఆయన విగ్రహాల వద్ద కనీస పూల అలంకరణ, పరిశుభ్రత చర్యలు కూడా చేపట్టకపోవడాన్ని నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ యంత్రాంగం, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా దళిత మహానేతను అవమానించినట్టేనని కమిటీ నాయకులు మండిపడ్డారు.ఈ నేపథ్యంలో నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించాం. బాబు గ్జీవన్‌రామ్ వంటి జాతీయ నాయకుడి వర్ధంతిని అధికారికంగా నిర్వహించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇలాంటి నిర్లక్ష్య ధోరణి దళిత సమాజ మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.ఇకపై ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి జాతీయ నాయకుడి జయంతి, వర్ధంతి సందర్భంగా విగ్రహాల వద్ద పరిశుభ్రత, పూల అలంకరణ, అధికారిక నివాళి కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు పగిడిపల్లి మీ పేరు పాల్గొన్నారు శ్రీనివాస్, గంగాధరి కృష్ణ, జంగిలి శివకుమార్, ఎలిమెల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పియస్ మండల కమిటీ ఆధ్వర్యంలో

## 40వ వర్ధంతి వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు

## దాసరి సుధాకర్ మాదిగ

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతిధి నవాబు పేట్ మండలం**

భారతదేశ మాజీ ప్రధాని స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ 40వ వర్ధంతి సందర్భంగా నవాబుపేట్ మండల కేంద్రం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు గుట్ట కింది రవికుమార్ మాదిగ వికారాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ మాజీ ఉప సర్పంచ్ రవీందర్ ఫిల్డ్ అసిస్టెంట్ రాంచెంద్రయ్య సీనియర్ నాయకులు నాగేష్ శ్రీహరి అనంతయ్య చించాల్పేట్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ రమేష్ తదితరులు పాల్గొన్నారు



# మియాపూర్ మంగళవారం సంతకు అధికారిక అనుమతి.

**మియాపూర్ నీలగిరి వార్త .**

మంగళవారం సంత నిర్వహణకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సి ఎం సి) నుంచి అధికారిక అనుమతి లభించింది. ఈ రోజు నుంచి ప్రతి మంగళవారం సంత అధికారిక అనుమతులతో యథావిధిగా నిర్వహించబడుతుంది.ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ , సీఎంసీ కమిషనర్ మేడం , సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ మార్కెట్ కమిటీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.ఈ కార్యక్రమంలో బోయిని మహేష్ యాదవ్, అడ్వకేట్ కిషోర్ యాదవ్, లక్ష్మణ్, రాధాకృష్ణ యాదవ్, గణేష్ ముదిరాజ్, దేవేందర్ , మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యాపారులు, పలువురు ప్రముఖులు మియాపూర్ మార్కెట్ వెజిటేబుల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి..

## ఆర్ కృష్ణయ్య, బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

తార్నాక విద్యానగర్ బిసి భవన్ లో జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ మరియు బిసి ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్. ఉచిత విద్య ఉచిత వైద్యం, హాస్టల్ సంక్షేమ పథకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ రేవంత్ రెడ్డి కి డిమాండ్ చేయడం జరిగింది. ఈరోజు కార్యాలయంలో జరిగిన జేఏసీ సమావేశంలో చర్చల్లో పాల్గొంటూ కార్పొరేట్ విద్యాసంస్థలు మెడికల్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు కుప్పలు తిప్పలుగా వచ్చినందున పేదలకు చదువు కొనడం కష్టంగా మారింది. పేద విద్యార్థులు చదువులు మానేస్తున్నారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రత్యేకించి ప్రతి సంవత్సరం బడ్జెట్లో పెట్టి విద్యకు అత్యధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది. సోమ వారం రోజు జరిగిన జేఏసీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ వాళ్లతో చర్చించి తొందరలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం చేయాలని అందులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ కూడా తమ సమస్యలను చర్చించాలని కోరడం జరిగింది. అవినీతి లంచగొండితనం పెరిగిపోయి పోలీస్ డిపార్ట్మెంట్ రెవెన్యూ డిపార్ట్మెంట్లు ప్రభుత్వ ఆధీనంలో లేనట్టు నోట్ల కట్టలు బంగారు బిస్కెట్లు వెండి బ్యాంక్ బ్యాలెన్స్ కంట్రోల్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా బేరి రామచంద్ర యాదవ్ మరియు ఆర్కే సాయన్న ముదిరాజ్ కోరడం జరిగింది. బీసీలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు వర్తింపజేస్తూ బడ్జెట్లో మేమెంతోమాకంత50 శాతం నిధులు కేటాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రాజకీయ ఆర్థిక సామాజిక అన్ని విధాల బీసీలకు న్యాయం చేసే వరకు మా పోరాటము ఆపేది లేదని గంటాపథంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రెటరీ శ్రీపురం హరికృష్ణ చారి, బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు నాయి బ్రాహ్మణ శ్రీశైలం, యాదవ్ విద్యార్థి విభాగం కార్యదర్శి గౌరెల్లి అరుణ్ కుమార్ యాదవ్ శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యపు రవీందర్, మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ ఆర్ డి జి పాఠశాలలో ఘనంగా హరితహారం

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్‌మెట్ విద్యానగర్‌లోని ఎస్ ఆర్ డి జి పాఠశాలలో సోమవారం హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా కౌకూర్‌లోని వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటి, పచ్చని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాు మతి శ్యామల,ఉపప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వెంకటరమణ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భావితరాలకు పరిశుభ్రమైన, పచ్చని వాతావరణాన్ని అందించాలంటే చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన పెంపొందించడం అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ ద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరితహారాన్ని విజయవంతం చేశారు.





# నకిలీ సంతకంతో ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి


## !!అక్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ గౌడ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబ్‌పేట్ మండలంలోని అక్నాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ జి. గోపాల్ గౌడ్ పేరుతో నకిలీ సంతకం చేసి ప్రభుత్వ శాఖకు ఫిర్యాదు సమర్పించారంటూ ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రజలకు, సంబంధిత ప్రభుత్వ శాఖలకు, ప్రజాప్రతినిధులకు, మీడియాకు ఉద్దేశించి చట్టపరమైన బహిరంగ ప్రకటన విడుదల చేశారు.తన పేరుతో, తన సంతకంతో 2026 జూన్ 8న తెలంగాణ ప్రభుత్వం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదు సమర్పించబడిందని తెలిసిందని, అయితే ఆ ఫిర్యాదుతో తనకు ఎలాంటి సంబంధం లేదని గోపాల్ గౌడ్ స్పష్టం చేశారు. ఆ ఫిర్యాదును తాను తయారు చేయలేదని, రాయలేదని, సంతకం చేయలేదని, సమర్పించలేదని, అలాగే తన తరఫున ఎవరూ సమర్పించేందుకు అధికారం ఇవ్వలేదని పేర్కొన్నారు.ఫిర్యాదులో ఉన్న సంతకం పూర్తిగా నకిలీదని, తన పేరు, గుర్తింపును అక్రమరా ఉపయోగించి ప్రభుత్వ కార్యాలయానికి పత్రాలు సమర్పించడం తీవ్రమైన నేరమని అన్నారు. ఈ చర్యల వల్ల తన వ్యక్తిగత గౌరవం, పరువు ప్రతిష్ఠ, విశ్వసనీయతకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్‌తో పాటు ఎక్సైజ్ శాఖ అధికారులకు అకారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తన సంతకాన్ని నకిలీ చేయడం, తన పేరును దుర్వినియోగం చేయడం, వేరొకరిగా వ్యవహరించడం (ఇంపర్సనేషన్), నకిలీ పత్రాలను తయారు చేయడం, పరువు ప్రతిష్ఠకు భంగం కలిగించడం వంటి అంశాలపై తెలియని వ్యక్తులు లేదా వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు వెల్లడించారు.భవిష్యత్తులో తన పేరుతో, తన సంతకంతో లేదా తన పేరును ఉపయోగించి ఏవైనా ఫిర్యాదులు, లేఖలు, పత్రాలు లేదా ప్రకటనలు వచ్చినట్లయితే, అవి నిజంగా తన నుంచే వచ్చాయా లేదా అన్న విషయాన్ని సంబంధిత అధికారులు, ప్రజలు తప్పనిసరిగా ధృవీకరించాలని గోపాల్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రకటన ద్వారా వాస్తవ పరిస్థితిని ప్రజలకు, సంబంధిత అధికారులకు, మీడియాకు అధికారికంగా తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.









# బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి

## ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్...మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

సామాజిక న్యాయం కోసం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకునిఅందరూ ముందుకు సాగాలని ఏఎంసీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం నవాబ్ పేట్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు రావుగారి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారు మాట్లాడారు.బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలు దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, సామాజిక సమానత్వం, దళితుల సాధికారత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఆయన చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ ఖదీర్,నర్సింహా రెడ్డి,సీనియర్ నాయకులు ప్రభాకర్,ఆనంద్ రెడ్డి,రాంచంద్ర రెడ్డి,రవి, మహేందర్,లక్ష్మరెడ్డి,గోపాల్,ఏక్బాల్,తదితరులు పాల్గొన్నారు.



# కొవ్వూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో దస్తావేజు లేఖర్ల సమ్మె నిలిచిన రిజిస్ట్రేషన్లు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు దస్తావేజు లేఖర్ల రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా కొవ్వూరు సబ్–రిజిస్ట్రార్ కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల 'పెన్ డౌన్' సమ్మెతో రిజిస్ట్రేషన్ కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయాయి. సాధారణ రోజుల్లో నిత్యం ప్రజల సందడితో, 20 నుండి 30 రిజిస్ట్రేషన్ లావాదేవీలతో కళకళలాడే ఈ కార్యాలయం, సోమవారం కేవలం ఒక్క రిజిస్ట్రేషన్‌కే పరిమితం కావడంతో నిర్మానుష్యంగా మారింది. దీనివల్ల ప్రభుత్వానికి లక్షల రూపాయల ఆదాయం గండిపడింది. కొవ్వూరు దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో లేఖర్లు, స్టాంపు వెండర్లు, డీటీపీ ఆపరేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు సబ్–రిజిస్ట్రార్ కె. సుందరరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం దస్తావేజు సంఘం నాయకులు మాట్లాడుతూ జీవో నెంబర్ 396 వెంటనే రద్దు చేయాలని రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఆపాలి దస్తావేజుల లేఖర్ల లైసెన్సులు పునరుద్ధిరిశీచాలి ప్రజల ఆస్తులను భద్రత కల్పించాలి సెక్షన్ 22ఏ, ప్రభుత్వ మరియు వారసత్వ భూముల విషయంలో కేవలం గ్రామ స్థాయి లేఖకులకు మాత్రమే లోతైన అవగాహన ఉంటుందని, కొత్తగా ఏర్పాటు చేసిన రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల వల్ల ఆస్తుల రికార్డులలో తప్పులు దొర్లే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అనుభవం లేని వ్యక్తులకు పనులు అప్పగించడం వల్ల ప్రజల ఆస్తులకు భద్రత కరువవుతుందని వారు హెచ్చరించారు. ఈ సమ్మె వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను గమనించాలని, కక్షిదారులు తమకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సాదా రామకృష్ణ, పాలేటి రవి కిషోర్, మల్లాది వెంకట నరసింహ, సిహెచ్ బాలసుబ్రమణ్యం, మారిశెట్టి సతీష్, జి. చక్రవర్తి, ఉక్కుజూరి మురళీకృష్ణ, ఉక్కుజూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం: చాగల్లులో ఉచిత రేబిస్ టీకాల పంపిణీ మరియు అవగాహన కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా, చాగల్లులోని మండల పశువైద్యశాల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పశు వైద్య అధికారి డాక్టర్ యు ముఖేష్ ఆధ్వర్యంలో మూడు నెలల వయస్సు దాటిన 74 కుక్కలకు ఉచితంగా టీకాలు వేయడంతో పాటు, జంతువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. చాగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో కుక్కల యజమానులు, కుక్కకాటుకు గురైన బాధితులు మరియు పశువైద్య సిబ్బందితో కలిపి మొత్తం 22 మందికి రేబిస్ నివారణ టీకాలను అందించారు. జంతువుల నుండి మనుషులకు వ్యాపించే రేబిస్, క్షయ (ట్యూబర్క్యులోసిస్) మరియు బ్రూసెల్లోసిస్ వంటి ప్రమాదకరమైన జూనోటిక్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ ఆళ్ల హరిబాబు, మండల రెవెన్యూ అధికారి ఎం. మెరికమ్మ, ఏఎన్ఎంఎస్ జి. వెంకటలక్ష్మి, కె. రమ్య, ఎ. సంజన, పి. హేమంత్, ఎన్. జ్యోతి, కె. శ్రీలత మరియు కె. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



# పీఎం శ్రీ పాఠశాలలో స్టేట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కల్పనాశైలా ఆకస్మిక తనిఖీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం స్టేట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ కల్పనాశైలా సందర్శించారు. ఈ సందర్భంగా పీఎం శ్రీ పథకంలో భాగంగా పాఠశాలలో అమలు చేస్తున్న 21 అంశాలను ఆమె సమగ్రంగా పరిశీలించారు. ప్రధానంగా స్టెమ్ ల్యాబ్, పాల్ ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్స్, యాక్టివిటీ క్లబ్, ఎక్స్‌పోజర్ టూర్స్, ఒకేషనల్ ఎడ్యుకేషన్, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, పాఠశాల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పదో తరగతి విద్యార్థిని ఆరేపల్లి ప్రియాంక ప్రదర్శించిన భారత నాట్యాన్ని కల్పనాశైలా తిలకించి, ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు చేరుకున్న అధికారిణికి స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందం గార్డ్ ఆఫ్ హానర్‌తో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణకుమార్, కొవ్వూరు మండల విద్యాశాఖాధికారి ఉందుర్తి శాంసన్, సీఆర్పీ జి. వెంకటరత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగిని శ్రీరామారావు, ఉపాధ్యాయులు వీపీపీ శాస్త్రి, షేక్ రషీదా, వి. అచ్చయ్య, పీవీ రవికుమార్, ఏఎల్ మధులత, జె. కళావతి, పీడీలు రవికుమార్, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



# మాంటిస్సోరి స్కూల్‌లో ఘనంగా ఎస్‌పీఎల్ ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలు నేర్చుకున్న విద్యార్థులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సోమవారం స్టూడెంట్ పీపుల్ లీడర్ (ఎస్‌పీఎల్) ఎన్నికలను ఎంతో ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ వి.వి. అనీష్ పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలు విద్యార్థులకు సరికొత్త అనుభవాన్ని అందించాయి. నిజమైన ఎన్నికల వ్యవస్థను ప్రతిబింబించేలా, ఎడ్యుకేషన్ కోసం రూపొందించిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఈ ప్రక్రియలో ఉపయోగించారు. ఈ ఎన్నికల్లో పది మంది విద్యార్థిని విద్యార్థులు ఎస్‌పీఎల్ అభ్యర్థులుగా పోటీ పడగా, ఇందులో బాలికల భాగస్వామ్యం అధికంగా ఉండటం విశేషం. ఓటు హక్కు వినియోగం, బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ఎంచుకోవడం ఎంత ముఖ్యమో విద్యార్థులకు ఈ సందర్భంగా వివరించారు. పోలింగ్ అనంతరం ఓట్లను లెక్కించి విజేతలను ప్రకటించారు. ప్రజాస్వామ్య ఎన్నికల విధానంలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తి పెరుగుతాయని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు పేర్కొంటూ విజేతలను, పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.





# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో అంగన్వాడీ సిబ్బంది

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

.తాళ్లపూడి ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు చురుకుగా పాల్గొంటున్నారు. ఈ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు కొవ్వూరు ఆర్డీవో ఆనందరావు జారీ చేసిన ప్రత్యేక ఆదేశాల అనుసారం, క్షేత్రస్థాయిలో సిబ్బంది పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని ఐ.సి.డి.ఎస్ సీడీపీవో కె. నాగలక్ష్మి వెల్లడించారు. ఉన్నతాధికారుల మార్గదర్శకత్వంలో తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వారీగా అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు ఓటర్ల జాబితా పరిశీలన, సవరణ పనుల్లో నిమగ్నమై బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో అంగన్వాడీల టీచర్లు ఆయా పిఎస్లు పరిధిలో సహకారం అందిస్తామని సూపర్వైజర్లు వెల్లడించారు



# హైటెక్ సిటీలో హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ ప్రారంభం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

హైటెక్ సిటీ గౌర ఫౌంటైన్ బిల్డింగ్ లో హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ ను ప్రముఖ వ్యాపార, సినిమా ప్రముఖులు ముఖ్య అతిథులు గా విచ్చేసి ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్ చాయ్ అడ్డా కేఫ్ యాజమాన్యం కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళామందిర్, కె ఎల్ ఎమ్ ఫ్యాషన్ మేనేజింగ్ డైరెక్టర్ కళ్యాణ్, టాలీవుడ్ డైరెక్టర్, ప్రొడ్యూసర్, మధుర ఆడియో ఫౌండర్ మధుర శ్రీధర్ రెడ్డి, నటి అనల సుస్మిత, నటుడు అభినవ్ సర్దార్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైటెక్ సిటీలో చాయ్ ప్రియులను అలరించేలా నాణ్యతతో కూడిన చాయ్ ను కస్టమర్ ల కి అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



# బైపాస్ రోడ్డు ఇలా... ప్రమాదాలు జరుగవెలా

ప్రమాదాలకు నిలయంగా మారిన బైపాస్ రోడ్డు

భయం గుప్పిట్లో వాహనదారుల ప్రయాణం

జగిత్యాల పట్టణంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సమీపంలో కుంగిపోయిన

బైపాస్ రోడ్డు ప్రధాన రహదారి

పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతున్న వాహనదారులు, ప్రజలు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త :**

జగిత్యాల పట్టణంలోని రాజీవ్ రహదారి బైపాస్ రోడ్డులోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ సమీపంలో ప్రధాన రహదారి తీవ్రంగా దెబ్బతిని వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారింది. వాహనదారులు భయం గుప్పిట్లో ప్రయాణం చేస్తున్నారు. బైపాస్ రోడ్డు ప్రధాన రహదారి కుడివైపు భాగం పూర్తిగా కుంగిపోవడంతో కింద ఉన్న సిమెంట్ దిమ్మ (స్లాబ్) విరిగిపోయి, దాని దిగువన ఉన్న కాలువ బయటపడింది. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిపై ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో వివిధ రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారి దెబ్బతిన్న విషయం గమనించలేక పలువురు వాహనదారులు కింద ఉన్న కాలువలో పడిపోయి గాయపడిన ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు, ప్రజలు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాలు కురిస్తే బైపాస్ రోడ్డు ప్రధాన రహదారి పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లినా ఇప్పటి వరకు ఎలాంటి మరమ్మతు పనులు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే, ముందస్తుగానే చర్యలు తీసుకుని బైపాస్ రోడ్డు ప్రధాన రహదారిని బాగు చేయాలని స్థానికులు, ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం దెబ్బతిన్న ప్రాంతానికి ఎలాంటి హెచ్చరిక బోర్డులు, రక్షణ బారికేడ్లు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాద ముప్పు మరింత పెరిగుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి బైపాస్ రోడ్డు ప్రధాన రహదారిని పునరుద్ధరించడంతో పాటు, కాలువపై నాణ్యతతో కూడిన సిమెంట్ స్లాబ్ నిర్మించి, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఇప్పటికైనా వెంటనే సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి జగిత్యాల పట్టణంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకు సమీపంలోని బైపాస్ రోడ్డు ప్రధాన రహదారి కుంగిపోయిన ప్రాంతంలో వెంటనే మరమ్మతులు చేపట్టాలని, ప్రమాదాల బారిన ప్రజలు, వాహనదారులు పడకుండా, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని, ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు సంబంధిత అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.



# శ్రమదానంతో ముళ్లపోదలను తొలగించిన వాకర్స్..

**హుజురాబాద్ టౌన్, జూలై 06నీలగిరి వార్త**

ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడకుండా హుజురాబాద్ మునిసిపల్ పరిధిలోని సైదాపూర్ రోడ్ లో గల ఎస్సారెస్పీ కెనాల్ వాకర్స్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు శ్రమదానంతో ముళ్ళ పొదలను తొలగించారు. గత కొన్నాళ్లుగా కెనాల్ వాకర్స్ కు వాకింగ్ చేసేందుకు ముళ్ళ చెట్లు ఇతర చెట్ల కొమ్మలు గుంతలు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని సంబంధిత మున్సిపల్ అధికారులకు సిబ్బందికి వాకర్స్ నాయకులు పలుమార్లు తెలిపినప్పటికీ పట్టించుకోకపోవడంతో వాకర్స్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైతులకు, ఇప్పల నర్సింగాపూర్, కాట్రపల్లికి కెనాల్ మీదుగా వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు లేకుండా శ్రమదానంతో రోడ్డును బాగు చేశారు. అయినప్పటికీ పెద్దపెద్ద ముళ్ళ చెట్లు అక్కడక్కడ ఈదురు గాలులకు రోడ్డుపైకి వచ్చి ఇబ్బంది కలిగిస్తున్నాయని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి పూర్తిస్థాయిలో జెసిబితో ముళ్ళ చెట్లను తొలగించి వాకర్స్ కు వాకింగ్ చేసేలా సౌకర్యాలు కల్పించాలని వాకర్స్ నాయకులు మండల యాదగిరి, రవీందర్ రెడ్డి, రవీందర్రావు, బుచ్చి రాజం, మహేంద్ర చారి, పెద్దన్న చారి, సోము, కనుకయ్య, రాజు, ఇస్మాయిల్, మొగిలి, శ్రీకాంత్, శ్రీధర్ చారి, విజేందర్ తదితరులు విజ్ఞప్తి చేశారు.









## విశ్వనాథ కాలనీలో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు శ్రీరాముల విజయ్ కుమార్‌నీ ఘన సన్మానించిన కాలనీ వాసులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

సోమవారం విశ్వనాథ కాలనీలో నివాసముంటున్న పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు శ్రీరాముల విజయ్ కుమార్ ని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. చింతనెక్కొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా సుమారు 30 సంవత్సరాల పాటు విద్యార్థులకు విద్యాబోధన చేసి ఇటీవల పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ మాట్లాడుతూ, "మీ సేవలు సమాజానికి ఇంకా ఎంతో అవసరం. ఇకపై కూడా కాలనీలో విద్యా, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని యువతకు మార్గదర్శకులుగా నిలవాలని" కోరారు. ఈ కార్యక్రమంలో ఎలుగు రవికుమార్, వాసుదేవ్, గోపి, సంజీవ్, రంజిత్ తదితరులు పాల్గొని విజయ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.




## ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఇంజినీరింగ్ విద్యార్థినికి.

## పరీక్ష ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా ఉర్సు కరిమాబాద్ కు చెందిన మేకల లింగమూర్తి కుమార్తె మేకల సంజన కిట్స్ కళాశాల లో ఇంజినీరింగ్ చదువుతున్నది. ఈ మధ్యన పరీక్ష ఫీజు కొరకై ఆర్థిక ఇబ్బందుల వలన తన తండి మేకల లింగమూర్తి అభ్యర్థన మేరకు వాూఖ ఫౌండేషన్ ద్వారా వారికీ 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ వన్నాల వెంకట రమణ వాూఖ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధీ డాక్టర్ వన్నాల వెంకటరమణ సోదరుడు డాక్టర్ వన్నాల అరవింద్ కుమార్ స్థాపించిన వాూఖ సమైక్య ఫౌండేషన్ ద్వారా గత 16 సంవత్సరాల నుండి పేదల సహాయం కొరకు స్థాపించి, సుమారు 600 పై చిలుక కుటుంబాలకు వర్ధన్నపేట నియోజకవర్గం లోని పలు గ్రామాలలో నెలకు 10 కిలోల ఉచిత బియ్యం, ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, వారి కంటి చూపు కొరకు ఆపరేషన్లు చేయించడం జరిగింది. అంతేకాకుండా తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలు, పేద పిల్లలు చదువుల కొరకు ఆర్థిక సహాయం, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ,అనారోగ్యం తో ఉన్న పేదవారికి వారి చికిత్స కొరకు ఆర్థిక సహాయం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. వారి వెంట కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత , బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ , రత్నం సతీష్ షా , రఘున్న రెడ్డి , దోమల భవన్ శంకర్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జగ్జీవన్ రామ్ వర్ధంతి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని కళాశాల ఎస్సీ--ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహోన్నత నాయకుడని అన్నారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో , ఎస్సీ--ఎస్టీ సెల్ సమన్వయ అధికారి డాక్టర్ పుల్లా రమేష్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసిన.

### వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా ఇటీవలే నియమితులైన మీసాల ప్రకాష్ సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ని హైదరాబాదులోని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ నూతన గ్రంథాలయ చైర్మన్ కి అభినందనలు తెలియజేస్తూ గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు.



## 24 వరకు అంబేద్కర్ వర్సిటీ బి.ఎడ్ ప్రవేశాలకు దరఖాస్తులు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి నిర్వహించనున్న బి.ఎడ్ ప్రవేశాల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విశ్వవిద్యాలయం వరంగల్ ప్రాంతీయ కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ అభ్యర్థులు ?1,000 దరఖాస్తు రుసుము చెల్లించి ఈ నెల 24వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 750రుసుముతో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. నిర్దేశిత గడువు తర్వాత కూడా ?500 అపరాధ రుసుముతో ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లను ఈ నెల 29వ తేదీ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. అర్హత కలిగిన అభ్యర్థులు గడువులోగా దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పేర్కొన్నారు.




## బుసిమెట్ట గురుకుల కళాశాలలో కంపౌండ్ వాల్‌కు శంకుస్థాపన

### విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత - ఎమ్మెల్యే కోవ లక్ష్మి

నీలగిరి వార్తజైనూర్, 06 జూలై 2026

జైనూర్ మండలం బుసిమెట్టలోని గిరిజన గురుకుల జూనియర్ కళాశాల (ఁఔఖ=జీజ)లో కంపౌండ్ వాల్ నిర్మాణానికి ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు కోవ లక్ష్మి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల చదువు, భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కళాశాల చుట్టూ కంపౌండ్ వాల్ లేకపోవడంతో విద్యార్థుల భద్రతకు లోపం ఉందని, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికుల విజ్ఞప్తి మేరకు దీన్ని మంజూరు చేయించినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తాం. పనులు త్వరగా పూర్తి చేసి కళాశాలకు అందుబాటులోకి తీసుకురావాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసీఆర్ ప్రారంభించిన గురుకులాల్లో గిరిజన విద్యార్థులు నాణ్యమైన విద్య అందుకుంటున్నారని, మౌలిక సదుపాయాల కల్పనకు ఎప్పుడూ ముందుంటామని పేర్కొన్నారు. కంపౌండ్ వాల్ నిర్మాణంతో బయటి వారి ప్రవేశం అడ్డుకుని విద్యార్థులకు పూర్తి భద్రత లభిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల ప్రజాప్రతినిధులు, తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయ సంస్థ (ఁఐ-ఔ=జు×ూ) అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### -గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్

నీలగిరి వార్త

భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్ ఆధ్వర్యంలో సోమవారం ఆయనకు ఘన నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబూజీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా విప్లవం విజయవంతం కావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. సమాజంలో అణచివేతకు గురైన దళిత, పీడిత వర్గాల హక్కుల కోసం, వారి సామాజిక సమానత్వం కోసం బాబూజీ జీవితాంతం పోరాడారని వక్తలు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పురుమల్ల మనోహర్,మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు,సర్పంచ్ లు రాచమల్ల రవి, దాసరి శంకరయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల రాజన్న, బైరిశెట్టి సంపత్,రాచమల్ల భాస్కర్,రేండ్ల రాజి రెడ్డి,కోలేపాక స్వామి,కోలేపాక మల్లేశం,తాళ్ల శ్రీనివాస్,గుండవేని తిరుపతి,ధీకొండ మధు,గంగాధర ప్రవీణ్,అత్తపురం తిరుపతి,తాళ్ల అంజయ్య,గంగాధర శ్రీకాంత్,శనిగరపు నర్సయ్య,కడారి కుమార్,లంకదాసరి చాణక్య మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి లో. విధ్యార్థులకు స్కూల్ అండ్ హోమ్ వర్క్ డైరి ల పంపిణి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రోటరీ వరంగల్ క్లబ్ లో సీనియర్ రోటరీయన్ ఎల్లెంకి రాజయ్య ఎల్ బి నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలి విధ్యార్థులకు స్కూల్ అండ్ హోమ్ వర్క్ డైరిలను అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మ జయబాలరెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ చేస్తున్న సేవలను అభినందిస్తు స్పాన్సర్ చేసిన రోటరీయన్ రాజయ్య కు ధన్య వాదములు తెలియ చేశారు. ఇంకా ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కావటి కనకయ్య,కలువల కమలాకర్ రావు,ఆడేపు బిక్షపతి ,ఠంయ్యాల శ్రీధరాచార్యులు,సాయ బోయిన మోహన్,ఆర్.భాస్కర్ ,ట్రైయినీ టీచర్లు విధ్యార్థినీ విధ్యార్థులు పాల్గోన్నారు.




## విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యం.

### ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రహరీ గోడ నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిడబ్లుఎంసి కమిషనర్ టి. వెంకన్న అధికారులను ఆదేశించారు. మడికొండలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో వీధి కుక్కలు, పందులు ఆవరణలోకి ప్రవేశిస్తూ విద్యార్థినుల భద్రత, పరిశుభ్రతకు ఇబ్బందులు కలుగుతున్నాయని, సమస్యలను వసతి గృహ ప్రిన్సిపాల్ జ్యోతి జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న దృష్టికి తీసుకురావడంతో, కమిషనర్ సోమవారం క్షేత్రస్థాయిలో వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. వసతి గృహం, కళాశాల ఆవరణను ప్రత్యక్షంగా పరిశీలించిన కమిషనర్, విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారంగా ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. అలాగే వసతి గృహ పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని, ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు, మురుగునీటి పారుదల వ్యవస్థను సక్రమంగా నిర్వహించి డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్న కమిషనర్, సంబంధిత శాఖలు సమన్వయంతో అవసరమైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ పరిశీలనలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. రాజారెడ్డి, పశువైద్య అధికారి డా. గోపాల్‌రావు, ప్రిన్సిపాల్ జ్యోతి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ స్పష్టమైన సూచనల మేరకే ప్రభుత్వం వ్యవహరిస్తోంది.

### మంత్రి సీతక్క.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

కన్నేపల్లి నుంచి మేడిగడ్డకు నీళ్లు ఎత్తిపోయడం, బ్యారేజీలో నిల్వ చేయడం ప్రమాదకరమని మంత్రి సీతక్క తెలిపారు. "కుంగిన మేడిగడ్డ, మునిగిన మోటర్లు టీఆర్ఎస్ అవినీతికి సాక్ష్యాలు. ఇది ఇంజినీరింగ్ అద్భుతం కాదు, అవినీతి స్మారకం" అని ఆరోపించారు. నిపుణుల సూచనలు పాటించకుండా రాజకీయ డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్, కేసీఆర్ పై విమర్శలు గుప్పించారు. ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలు ముఖ్యం కాదని, భద్రతకు ప్రాధాన్యత ఇస్తామని ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు.



# నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను తప్పనిసరిగా సాధించాలి.






### రెవెన్యూ అధికారుల పనితీరుపై బల్దియా కమిషనర్ టి. వెంకన్న సమీక్ష.

### నిర్లక్ష్యంపై కఠిన చర్యల హెచ్చరిక.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నిర్దేశిత పన్ను వసూళ్ల లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా తప్పనిసరిగా సాధించాలని జిడబ్లుఎంసి కమిషనర్ టి. వెంకన్న అన్నారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పన్ను వసూళ్ల పురోగతిపై సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సర్కిళ్ల వారీగా పన్ను వసూళ్ల స్థితిగతులు, ముందస్తు పన్ను చెల్లింపుపై ఐదు శాతం రాయితీ పథకం అమలు, రెవెన్యూ అధికారుల పనితీరును సమీక్షించిన కమిషనర్, ఆశించిన స్థాయిలో పురోగతి నమోదు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వసూళ్లు మందగించడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని, వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు .సమావేశంలో కాశీబుగ్గ ఉప కలెక్టర్ ప్రసన్నరాణి ముందస్తు పన్ను చెల్లింపు పథకం కింద ఇప్పటివరకు సాధించిన వసూళ్లు గురించి వివరించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రతి నెల తొలి వారంలో పన్ను వసూళ్ల పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు. నగరంలోని ప్రతి ఆస్తికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు కావాలని, ఒక్క ఆస్తి కూడా పన్ను పరిధికి వెలుపల ఉండకూడదని స్పష్టం చేశారు. పన్ను పరిధిలో లేని ప్రతి ఆస్తిని గుర్తించి వెంటనే నమోదు చేయడంతో పాటు, అవసరమైన చోట పన్ను నిర్ధారణను సవరించాలని ఆదేశించారు.త్వరలో నగరవ్యాప్తంగా భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారంగా త్రి డి సర్వే చేపట్టనున్నందున, ఆ సర్వేకు ముందే అన్ని ఆస్తుల వివరాలు, పన్ను నిర్ధారణలు పూర్తిస్థాయిలో సక్రమంగా నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆస్తుల యాజమాన్య మార్పిడికి సంబంధించిన దరఖాస్తులను పక్షం రోజులలోపు పరిష్కరించాలని, ఆస్తి పన్నులకు సంబంధించిన అంశాల్లో ఉద్యోగులపై ఫిర్యాదులు వస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి రెవెన్యూ అధికారి, బిల్లు వసూలుదారు తమ పరిధిలోని నివాస, వాణిజ్య భవనాలు, పన్ను నిర్ధారణలు, కొత్తగా నమోదు చేయాల్సిన ఆస్తుల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆస్తి పన్నుతో పాటు నీటి పన్ను వసూళ్లపైనా ప్రత్యేక దృష్టి సారించి, నగర ఆదాయం పెరిగేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. పన్ను వసూళ్లు, పన్ను నిర్ధారణలు, దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, పన్నుల అధికారి రామకృష్ణ, కాశీబుగ్గ ఉప కలెక్టర్ ప్రసన్నరాణి, సమ్మయ్య, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, బిల్లు వసూలు దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారం లో నిర్లక్ష్యం తగదు.

### బల్దియా కమిషనర్ టి.వెంకన్న.

### వివిధ విభాగాలకు చెందిన 85 ఫిర్యాదుల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కారం లో నిర్లక్ష్యం తగదని బల్దియా కమిషనర్ టి.వెంకన్న అధికారులకు సూచించారు.సోమవారం ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమాన్ని పురస్కరించుకొని జీ డబ్ల్యు ఎం సి ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో కమిషనర్ నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాల అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా 1. టౌన్ ప్లానింగ్......42 2.ఇంజనీరింగ్........21 3.రెవిన్యూ...........15 4. హెల్త్ శానిటేషన్....04 5. నీటి సరఫరా.....026.హార్టికల్చర్.......01

మొత్తం = 85 ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ ఈ రాజ్ కుమార్ సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం ఇంచార్జి సి పి రవీందర్ రాడేకర్ పన్నుల అధికారి రామకృష్ణ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య సెక్రటరీ అనిల్ బాబు హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు, సిబ్బంది వెంటనే స్పందించి ప్రజలకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ఆదేశించారు.వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సోమవారం ఆమె తొలిసారిగా హనుమకొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను తనిఖీ చేసి, వాటి స్వాధీనానికి గల కారణాలు, కేసుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు నమోదులు, ఇతర పరిపాలనా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకుని, వారి విధి నిర్వహణపై ఆరా తీశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, పోలీసులు ప్రజల సేవకులనే భావనతో విధులు నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, అందిన ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి రసీదు అందజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించారనే నమ్మకం ప్రజల్లో కలిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులను అనవసరంగా ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో వచ్చే అత్యవసర ఫిర్యాదుల విషయంలో విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి, వెంటనే స్టేషన్ అధికారులకు సమాచారం అందించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే శాఖాపరమైన సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను ఇకపై పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే సమర్పించాలని, వాటి పరిష్కార ప్రక్రియను స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ పర్యవేక్షించి, బాధ్యతాయుతంగా నిర్వహించాలని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ తనిఖీలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ఏసీపీలు నర్సింహరావు, సత్యనారాయణ, హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రైవేట్ కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీని నియంత్రించాలి.

### ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ)ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో ఆర్డీఓ కు వినతిపత్రం.

### వినతిపత్రం అందజేసిన వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ జిల్లా నర్సంపేటలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో ప్రైవేటు పాఠశాలలో విధ్యార్ధులకు వసతులు కల్పించాలని, ఫీజుల వసూళ్లు నియంత్రించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ఆర్డీఓ ఉమారాణి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు డి ఎఫ్ ఆర్ సిసమావేశమై 2026-27 విద్యా సంవత్సరం ఫీజుల నిర్ధారణ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో అకౌంట్ ఆడిట్ మరియు సొసైటీ టెస్ట్ ల ఆడిట్లను ఆర్డీవో స్థాయి జుడిషియల్ అధికారుల ద్వారా చేయించాలని అన్నారు. డి ఎఫ్ ఆర్ సి సమావేశ అనంతరం పాఠశాలల ఫీజుల వివరాలను పత్రిక, మీడియా ముఖంగా ప్రకటించాలని పాఠశాలల ఫీజు రసీదులలో విద్యాశాఖ రిజిస్ట్రేషన్ నెంబర్ సొసైటీ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నెంబర్ పాఠశాలల్లో కల్పించే సేవలను బట్టి ఫీజుల వివరాలను ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 25% సీట్లను వెనుకబడిన తరగతుల వారికి కేటాయించాలని అన్నారు. పాఠశాలల భవన నిర్మాణ రక్షణ చర్యలు, క్రీడా ప్రాంగణం మరియు ప్రయోగశాలలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అమలు అయ్యే విధంగా డివిజన్ మండల విద్యాశాఖ అధికారులు పేరెంట్ కమిటీలు జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో జరగాలని అన్నారు, అంతే కాకుండా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం స్కూల్ బస్సుల ఫిట్ నెస్ వాటి వివరాలు పేరెంట్ కమిటీలకు వివరించాలని అన్నారు. అలాగే స్కూల్ యాజమాన్యాలు తమ తమ పాఠశాలల యూనిఫామ్, స్టేషనరీ, సిలబస్ పుస్తకాలు యాజమాన్యం లేదా వారి అనుచరుల పర్యవేక్షణలో విక్రయిస్తే పాఠశాల అనుమతిని రద్దు చేస్తూ ఆస్తులను పూర్తిగా జప్తు చేసి ప్రభుత్వ పరిధిలోకి తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం 1982 దాని నియమాలు 1993 పాఠశాల విద్యా నియంత్రణ పర్యవేక్షణ కమిషన్ (సవరణ) చట్టం 2019 విద్యా హక్కు చట్టం 2009 వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం పాఠశాలలకు సరైన ఖాతాలను నిర్వహించాలని అన్ని ఫీజుల చెల్లింపులకు అన్ని వివరాలతో కూడిన రసీదులు జారీ చేయాలని అన్నారు. అధిక ఫీజుల చెల్లింపు వివాదాల పరిష్కారానికి విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సహకార శాఖ ద్వారా ఆడిట్ ప్రతి సంవత్సరం ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ లో నిర్వహించాలని టీచర్స్ పేరెంట్స్ మీటింగ్ ప్రతి నెలలో విధిగా ఒకరోజు నిర్వహించాలని ఇందులో విద్యార్థుల చదువులపై సమీక్ష జరిపించాలని చదువులో కొంత వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టితో వారు చదువుల పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు విద్యార్థుల యూనిఫామ్ లు తల్లిదండ్రులు కొనుగోలు చేసుకోవాలని చెప్పాలని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ల ద్వారా ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా పుస్తకాలు, యూనిఫామ్ లను వ్యాపారంగా మార్చి లబ్ధి పొందుతున్నారని దీనిపట్ల జిల్లా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మండల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్దెల శ్యాం కుమార్, నర్సంపేట టౌన్ సెక్రెటరీ గాండ్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించాలి.

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ కమిషనరేట్ పోలీసులు సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. హైదరాబాద్ మల్కాజిగిరి కమిషనర్ పరిధిలో మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడల్లో పాల్గొనేందుకు తరలి వెళ్తున్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ క్రీడాకారులకు ప్రోత్సాహిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఆల్ ది బెస్ట్ తెలియపరుస్తూ, గతంలో మాదిరిగానే వరంగల్ పోలీస్ క్రీడాకారులు పతకాలను సాధించాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు శ్రీనివాస్ , ప్రభాకర్ రావు, ఏసీపీ నాగయ్య, సురేంద్ర, ఆర్.ఐ స్పర్జన్ రాజ్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# వార్డ్ కౌన్సిలర్ ను సన్మానించిన దేవాలయ కమిటీ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ వార్షికోత్సవం ఆదివారం జరిగింది .ఈ సందర్భంగా ఐదో వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీ కన్య సేవ్య నాయక్ ను కమిటీ అధ్యక్షులు కార్యదర్శి తో పాటు సభ్యులు సైతం శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు పానుగంటి మల్లయ్య ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న లు మాట్లాడుతూ దేవాలయ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు . వార్డు కౌన్సిలర్ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో బెజవాడ నరేందర్ , గోవిందు కొండయ్య, దొడ్డి రామ్మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ చేనేత సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక ఏకగ్రీవం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ చేనేత సహకార సంఘం డైరెక్టర్ల ఎన్నిక ప్రక్రియ ఏకగ్రీవంగా ముగిసింది. దేవరకొండ పద్మశాలి సంఘం మరియు మున్సిపాలిటీ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు ఎన్నికల అధికారి నామ భాస్కర్ ప్రకటించారు.ఈ ఎన్నికల వివరాలను ఎన్నికల అధికారి నామ భాస్కర్ వెల్లడిస్తూ, మొత్తం 7 స్థానాలకు గాను, మహిళలకు కేటాయించిన 2 స్థానాలతో కలిపి డైరెక్టర్ల నియామకం జరిగిందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ అనంతరం, పలువురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడంతో, మిగిలిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

**ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లు:**

చేరిపల్లి బాలరాజు రాపోలు భారతమ్మ, చిట్టిపోలు శ్రీధర్,చిలువేరు స్వామి నందీశ్వర్,గుర్రం విజయలక్ష్మి,పగిడిమర్రి శ్రీనివాసులు,పున్న గోవర్ధన్,వనం శ్రీనివాసులు, పులిపాటి నరసింహులు,ఏకగ్రీవంగా ఎన్నికైన డైరెక్టర్లకు మరియు సహకార సంఘం బాధ్యులకు పద్మశాలి సంఘం నాయకులు, మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అభినందనలు తెలియజేశారు.

# చేర్యాల తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఎం ఆర్ ఓ దిలీప్ నాయక్ "నాలా" కన్వెన్షన్ కొరకు 70వేలు లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు విశ్వసనీయ సమాచారం తహశీల్దార్ ను విచారిస్తున్న ఏసీబీ కార్యాలయంలోకి మీడియాను అనుమతించని అధికారులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# వ్యవసాయశాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 6:**

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, పాలకమండలి సభ్యులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సంఘం ఆహ్వానం మేరకు టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల సమస్యలు, శాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకుల నరసన్న, పాలకమండలి సభ్యులు, ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావు, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, సర్దార్ హరివీందర్ సింగ్ గూడ ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజేష్ భరద్వాజ్, పోలు కిషన్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కోటా రామస్వామి తదితరులను ఘనంగా సన్మానించారు. అనంతరం టీఎన్జీవోస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్నను శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించి అభినందనలు తెలిపారు. సందర్భంగామారంజగదీశ్వర్ మాట్లాడుతూ, రైతుల కష్టసుఖాలు తెలిసిన యువ నాయకుడు ఆకుల నరసన్న మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులు కావడం అభినందనీయమని, ఈ అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. "దేశానికి వెన్నుముక రైతులైతే, రైతుకు వెన్నుముక వ్యవసాయ శాఖ. వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉద్యోగ సంఘాలతో కలిసి నిరంతరం కృషి చేస్తాం" అని హామీ ఇచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతున్న రాష్ట్ర జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, టీఎన్జీవోస్ నాయకులు తమ కార్యాలయానికి రావడం సంతోషంగా ఉందని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగుల సేవలు కీలకమని పేర్కొన్నారు.టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్రమశిక్షణ, కమిట్‌మెంట్, సేవాభావం, రైతు పట్ల అంకితభావం కలిగిన నాయకుడు ఆకుల నరసన్న మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులు కావడం రైతాంగానికి మేలు చేసే నిర్ణయమని అన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి ఆయన సమర్థ నాయకత్వం అందిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, కాజా ,రాజు, లవ కుమార్, నారాయణ, అల్లే శ్రీనివాస్ కాంతయ్య పవన్ మనోహర్ పాలకమండలి సభ్యులు, ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# హైకోర్టుఆదేశాలబేఖాతర్.

## సీజ్ చేసిన భవనంలో యథేచ్ఛగాకార్యకలాపాలు..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నగరంలో హైకోర్టు ఆదేశాలకు తూట్లు పడుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. 2019 మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించి నిర్మించిన ఒక బహుళ అంతస్తుల భవనం విషయంలో అధికారులు తీసుకున్న చర్యలను తప్పుపడుతూ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. సోమిడి వేణు ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్న వివరాలు...డబ్ల్యూ పి నంబర్ . 35394 ఆఫ్ 2025 (తేదీ: 20-11-2025) ప్రకారం, కళ్ళెపెల్లి బలరాజ్ అనే వ్యక్తి నిర్మించిన అక్రమ భవనంపై కఠిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశిస్తే, హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు సదరు భవనాన్ని సీజ్ చేశారని తెలిపారు. అయితే, సీజ్ చేసిన రెండు మూడు రోజుల్లోలోపే కళ్లపల్లి బాలరాజ్ ఆ సీల్ తొలగించి, భవనంలోకి ప్రవేశించి నివాసం ఉంటున్నారని పేర్కొన్నారు.కోర్టు ఆదేశాలను అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అధికారులు సీజ్ చేసిన ఇంటిని అధికార పార్టీ అండదండలతో, ఓమంత్రి ప్రమేయంతో తొలగించి, అక్రమంగా నివాసముంటున్నారని, ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.



# కీర్తిశేషులు కాల్వ నర్సయ్య యాదవ్ 7వ వర్ధంతి వేడుకలు

## రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ యాదవ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 6**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని బొమ్మకల్లు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపకులు స్వర్గీయులు కాల్వ నర్సయ్య యాదవ్ 7వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్. రాష్ట్ర కార్యదర్శి కడారి ఐలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్‌లి మాట్లాడుతూ " యాదవ జాతిరత్నం బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచిన మన నాయకుడు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కరీంనగర్ జిల్లా సహకార యూనియన్ చైర్మన్ గా మరియు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు గా స్వర్గీయులు కామ్రేడ్ కాల్వ నరసయ్య యాదవ్ ఎన్నో పదవులు చేసి పేదల గొల్ల కురుమల కోసం, గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సమస్యలు ఆర్థిక అభివృద్ధి కోసం తన తుది శ్వాస ఉన్నంతవరకు జీవితాంతం పోరాడారు. లేబర్ యూనియన్ లీడర్ గాహమాలి సంఘాలకు, రిక్షా కార్మికులకు నాయకత్వం వహిస్తూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారు కేసీఆర్ గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడానికి కీలకమైన పాత్ర పోషించి భారతదేశ రాజధాని అయిన ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ రాష్ట మాజీ పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తో మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ తో ప్రతి జిల్లా కలెక్టర్లతో స్టేట్ డైరెక్టర్ తో జిల్లా ల్లో జెడి లతో సంప్రదింపులు చేసి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సహకార సంఘాల సమస్యలను తీసుకువెళ్లి కెసిఆర్ గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టేలా కీలకమైన పాత్ర పోషించిన గొప్ప ఉద్యమకారుడు ఇలా అనేక సేవలు చేసిన ఆ మహనీయుని స్ఫూర్తితో అయన బాటలోనే మేము నడుస్తూ ఆయన స్థాపించిన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘాన్ని ముందుకు తీసువెళ్తున్నాం.

కాల్వ నరసయ్య యాదవ్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో 2014వ సంవత్సరంలో మాజీ ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ తో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి రఘువీరారెడ్డి యాదవ్ తో భూమి ఇందిరా గార్డెన్ వద్ద యాదవ మార్కెట్ యార్డ్,వారసంత కోసంస్థలాన్ని పోరాడి సాధించాడు ఇలా ఆయన చేసిన సేవలు ఎన్నో వున్నాయి అని స్మరించుకుంటూ ఆశయాలను సాధిస్తామని ఆయన చేసిన సేవలు, త్యాగాలు ఎప్పటికీ మరువలేనివి" అని 'బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా నిలిచిన కాల్వ నరసయ్య యాదవ్ ఆశయాలను సజీవంగా ఉంచుతూ, ప్రభుత్వం నుండి గొర్రెల మేకల పెంపకందారులకు రావాల్సిన వాటా ని న్యాయంగా సాధించేందుకు కృషి చేస్తాం" అని బొమ్మకల్ లోని ఆయన స్తూపానికి,విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాల్వ నరసన్న కుటుంబ సభ్యులు వారి సతీమణి కాల్వ లక్ష్మికూతురు కాల్వ జ్యోతి కుమారుడు సంఘం రాష్ట్ర కోశాధికారి కాల్వ శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్ కరీంనగర్ జిల్లా యాదవ సంఘం వ్యవస్థాపకులు మంచాల పోచన్న యాదవ్ తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు చిగుర్ల శ్రీనివాస్, యాదవ సంఘం కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సందెనవేణి గీతాంజలి,అఖిల భారత యాదవ మహా సభ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మంచాల రవీందర్ యాదవ్, భూపాల పల్లి రమేష్ యాదవ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్ చెందు యాదవ సంఘం మాజీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ ధుంద్ర రాజన్న యాదవ్ కరీంనగర్ మండలఅధ్యక్షులు రాజు యాదవ్,జంగ తిరుపతి యాదవ్, మన్నవేని కొమురయ్య యాదవ్ ,బాగోతం వీరయ్య యాదవ్, జక్కుల ఆగయ్య యాదవ్ నాయకులు పాల్గొన్నారు



# ప్రజావాణిలో 80 దరఖాస్తులు స్వీకరణ

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన 80 దరఖాస్తులను స్వీకరించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులను కలెక్టర్ స్వయంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులకు పంపిస్తూ, వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం పెండింగ్ దరఖాస్తుల పై ఆరా తీశారు. తహసీల్దార్ లు, ఆయా శాఖల అధికారులు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులతో పాటు, ఆయా సంక్షేమ, అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి. గిరి, పీడీసీ రవితేజ, డిఆర్ఓ పాండు, జడ్పీ సీఈఓ చందర్, , జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు.

**నీలగిరివార్త కరీంనగర్ ప్రతి నిధిజూలై 06**

కరీంనగర్ 1 వ డివిజన్ యూత్ ఆధ్వర్యంలో భారత జాతీయవాది,విద్యావేత్త డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 1వ డివిజన్ కార్పొరేటర్ బారి అపర్ణ జితేందర్ ముఖ్య అతిథిగా హాజరై,డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ,దేశ సమైక్యత,జాతీయ సమగ్రత కోసం డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు యువతకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా యువజన అవార్డీ తొర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ,యువత దేశభక్తి, సేవాభావంతో సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువత గుర్రం వెంకటేష్,నక్క ప్రమోద్,శివరాత్రి అశోక్,మురళి,వెంకటేష్,రమేష్, ప్రశాంత్ తదితర సామాజిక కార్యకర్తలు పాల్గొని డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళు లర్పించారు.



# డా,,పూజ్యబాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి

## టి ఏ వై ఎస్ స్ జిల్లా అధ్యక్షులుక్యాదాసి ప్రభాకర్ ఆధ్వర్యంల

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూలై 06**

తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ ఆధ్వర్యంలో.. భారత దేశంగొప్ప ప్రజానాయకుడు, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు, రాజ్యాంగ విలువలను ఆచరణలో నిలబెట్టిన డా,, పూజ్య బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించడం మా అదృష్టంగా భావిస్తున్నాము.డా. బాబు జాగ్జీవన్ రామ్ స్వాతంత్ర్యసమరయోధుడిగానే కాకుండా, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడు. సమాజంలో కుల వివక్ష,అంటరానితనం, అసమానతలనునిర్మూలించడానికి ఆయన చేసిన సేవలుచిరస్మరణీయమైనవి. దేశ అభివృద్ధిలో రైతులు, కార్మికులు, పేదలు, దళితులుసమానభాగస్వాములు కావాలని ఆయన ఎల్లప్పుడూ కృషి చేశారు.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా అనేక కీలక మంత్రిత్వ శాఖల్లో బాధ్యతలు నిర్వహిస్తూ దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారు.ఆయన నిజాయితీ, ప్రజాసేవ, నిబద్ధత నేటి తరానికి ఆదర్శం.డా,,బాబు జాగ్జీవన్ రామ్ చూపినమార్గంలో నడవడం, సామాజిక న్యాయం, సమానత్వం, సోదరభావం కోసం పోరాడడం మనందరి బాధ్యత. వారి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలి. కుల, మత, వర్గ వివక్షలకు అతీతంగా రాజ్యాంగ విలువలను కాపాడుతూ సమాన హక్కుల సమాజ నిర్మాణానికి కృషి చేయాలి.

సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం తరఫున డా. బాబు జాగ్జీవన్ రామ్ కి నివాళులు అర్పిస్తున్నాము. వారి సేవలు శాశ్వతంగా చరిత్రలో నిలిచిపోతాయి. వారి ఆశయ సాధనే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి.,ఈరోజు డా,,పూజ్య బాబు జాగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి నివాళులర్పించడానికి వచ్చినప్పుడు ఒక బాధాకరమైన విషయం మా దృష్టికి వచ్చింది.సుమారు రూ.80 లక్షల వ్యయంతో స్మార్ట్ సిటీ పథకం కింద ఈ ప్రాంతాన్ని సుందరీకరించినప్పటికీ, విగ్రహం వద్ద సరైన పరిశుభ్రత లేకపోవడం, పరిసరాలను నిర్లక్ష్యం చేయడం బాధాకరం. అంతేకాకుండా, విగ్రహానికి పూలమాల వేయడానికి అవసరమైన సాధారణ మెట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం.మహానీయుల విగ్రహాలను కేవలం నిర్మించడం మాత్రమే కాదు, వాటిని గౌరవప్రదంగా నిర్వహించడం కూడా ప్రభుత్వాలు, స్థానిక సంస్థల బాధ్యత. పరిశుభ్రత, నిర్వహణ, సందర్శకులకు అవసరమైన కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలి.కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విగ్రహం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, పూలమాలలు వేయడానికి శాశ్వత మెట్లు లేదా తగిన సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, కరీంనగర్ జిల్లా తరఫున గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.మహానీయులకు నిజమైన గౌరవం అంటే వారి విగ్రహాలను కూడా గౌరవంగా సంరక్షించడం.,

ఈ యొక్క కార్యక్రమంలో
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
సుద్దాల లక్ష్మిన్,
రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్
గజ్జల ఆనంద్ రావు,
రాష్ట్ర ఉపాధ్యక్షులు
నేరెళ్ల మహేందర్,
రాష్ట్ర కార్యదర్శి
గోస్కి శంకర్,
దళిత సీనియర్ నాయకులు
వడ్లురి రాజన్న,
జిల్లా మహిళ అధ్యక్షులు
కొండ్రా స్వరూప,
జిల్లా ప్రధాన కార్యదర్శి
మైసని మనోహర్,
సీనియర్ నాయకులు
న్యాతరీ జైరాజ్
పట్టణ అధ్యక్షులు
నక్క అన్వేష్,
పట్టణ ప్రధాన కార్యదర్శి
మల్యాల కిరణ్,
చొప్పదండి మండల నాయకులుగజ్జల కృష్ణ మురళితదితరులు పాల్గొన్నారు.



# పాముకాటుతో వేములవాడ కౌన్సిలర్ తండ్రి అకాల మృతి..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుఏరియా ఆసుపత్రిలో రాజయ్య మృతదేహానికి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లుపాముకాటుకు గురై కౌన్సిలర్ తండ్రి మృతి చెందిన సంఘటన వేములవాడ పట్టణంలో సోమవారం తీవ్ర విషాదాన్ని నింపింది. మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కౌన్సిలర్ ఏల్ల శ్రీనివాస్ తండ్రి రాజయ్య అకస్మాత్తుగా పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వెంటనే ఆయన వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు కొక్కుల బాలకృష్ణ, కొండ రాజశేఖర్, మైలారం శ్రీనివాస్, నాయకులు సిరిగిరి శ్రీకాంత్, గుడిసె కరుణాకర్‌లతో కలిసి వేములవాడ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. ఆసుపత్రిలో రాజయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కౌన్సిలర్ శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులను మున్సిపల్ చైర్మన్ తో పాటు ప్రజాప్రతినిధులు ఓదార్చారు. వారికి ధైర్యం చెబుతూ తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. కౌన్సిలర్ ఎల శ్రీనివాస్ కుటుంబానికి పితృవియోగం కలగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజయ్య మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్టకాలంలో శ్రీనివాస్ కుటుంబానికి తామంతా అండగా ఉంటామని, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు ఎల్లప్పుడూ తోడుగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.






# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి గోద్రెజ్ సేఫ్ లాకర్ విరాళం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఇండియన్ బ్యాంక్ వేములవాడ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.50 వేల విలువైన గోద్రెజ్ సేఫ్ లాకర్‌ను విరాళంగా అందజేశారు. దేవస్థానం ప్రోటోకాల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ వేములవాడ శాఖ అధికారులు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) శ్రీమతి ఎల్. రమాదేవికి గోద్రెజ్ సేఫ్ లాకర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఈఓ శ్రీమతి ఎల్. రమాదేవి బ్యాంకు ప్రతినిధులను అభినందించి, దేవస్థానం తరఫున శ్రీ స్వామివారి శేష వస్త్రం, లడ్డూ ప్రసాదం అందజేశారు. ఆలయ పరిపాలనలో భద్రతను మరింత మెరుగుపరచే ఉద్దేశంతో గోద్రెజ్ సేఫ్ లాకర్‌ను విరాళంగా అందించిన ఇండియన్ బ్యాంక్ వేములవాడ శాఖ అధికారులకు దేవస్థానం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ అధికారులు, దేవస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు.





# ఎన్యుమరేషన్ ఫారాల పంపిణి ప్రక్రియ పూర్తి చేయాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఎన్యుమరేషన్ ప్రక్రియను నేటిలోగా పూర్తి చేసి, డిజిటైజేషన్‌ను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల నమోదు అధికారులు (ఈఆర్‌ఓలు), సహాయ ఎన్నికల నమోదు అధికారులు (ఏఈఆర్‌ఓలు)తో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 25 నుంచి ప్రారంభమైన ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ తుది దశకు చేరుకుందని తెలిపారు. పంపిణీ చేసిన ఫారాలను ఓటర్లు పూర్తి చేసిన అనంతరం వాటిని తిరిగి సేకరించి, సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) యాప్‌లో డిజిటైజేషన్ చేయాలని సూచించారు. అవసరమైతే వాలంటీర్ల సహకారంతో ఓటర్లకు ఫారాల పూరణలో సహాయం అందించాలని తెలిపారు. డిజిటైజేషన్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జూలై 20 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అనంతరం పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేపట్టి, ఒక్కో పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తప్పుడు సమాచారం సమర్పించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ పూర్తైందని, మిగిలిన ప్రక్రియను రేపటిలోగా పూర్తి చేస్తామని




తెలిపారు. జిల్లాలో డిజిటైజేషన్ ప్రక్రియ కొనసాగుతున్నదని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్‌ను పకడ్బందీగా చేపడతామని, బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లతో కార్యాచరణ ప్రకారం సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్, ఎన్.వి. గిరి, ఎల్లారెడ్డి ఆర్డీవో, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, ఎన్నికల విభాం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల బాధితులకు వేగవంతమైన న్యాయం అందించడమే లక్ష్యం




సైబర్ వారియర్స్‌కు ప్రత్యేక శిక్షణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సైబర్ నేరాల దర్యాప్తును మరింత సమర్థవంతంగా నిర్వహించడం, బాధితులకు వేగవంతమైన సేవలు అందించడం లక్ష్యంగా కామారెడ్డి జిల్లా పోలీసు అధికారి యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు జిల్లా సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్‌కు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రీవెన్స్ రెడ్రెస్సల్ మాడ్యూల్, మనీ రెస్టోరేషన్ మాడ్యూల్ ల వినియోగం, వాటి విధివిధానాలు, అమలు ప్రక్రియ, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. సైబర్ నేరాల్లో ఎటువంటి ప్రమేయం లేకపోయినా దర్యాప్తు ప్రక్రియలో బ్యాంకు ఖాతాలు లేదా అందులోని నగదు ఫ్రీజ్ అయిన పౌరులు గ్రీవెన్స్ రెడ్రెస్సల్ మాడ్యూల్ పోర్టల్ ద్వారా తమ వినతులను సమర్పించుకోవచ్చని తెలిపారు. అనంతరం సంబంధిత దర్యాప్తు అధికారి బ్యాంకులతో సమన్వయం చేసి దరఖాస్తులను పరిశీలించి, నిబంధనల మేరకు అర్హులైన వారి బ్యాంకు ఖాతాలను డీ-ఫ్రీజ్ చేయడం లేదా ఫ్రీజ్ అయిన నగదును విడుదల చేసే చర్యలు చేపడతారని వివరించారు. అలాగే సైబర్ మోసాలకు గురైన బాధితులకు కోల్పోయిన నగదును త్వరితగతిన తిరిగి అందించేందుకు మనీ రెస్టోరేషన్ మాడ్యూల్ కీలకంగా ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ విధానం ప్రకారం రూ.50,000 లోపు ఫ్రీజ్ అయిన అర్హత కలిగిన మొత్తాన్ని కోర్టు ఉత్తర్వులు అవసరం లేకుండానే, సంబంధిత నిబంధనలు, పరిశీలన అనంతరం బాధితులకు పునరుద్ధరించే అవకాశం ఉందని వివరించారు. దీంతో బాధితులకు త్వరితగతిన న్యాయం అందడంతో పాటు కోర్టు ప్రక్రియకు పట్టే సమయం కూడా గణనీయంగా తగ్గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల సైబర్ వారియర్స్ మాడ్యూళ్లను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజల వినతులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే బ్యాంకులు, దర్యాప్తు అధికారులతో సమన్వయం పెంచి అర్హులైన వారి బ్యాంకు ఖాతాలను త్వరితగతిన డీ-ఫ్రీజ్ చేయడంతో పాటు సైబర్ మోసాలకు గురైన బాధితులకు నగదు పునరుద్ధరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. +=వీ, వీ=వీ మాడ్యూళ్ల సమర్థ వినియోగం ద్వారా సైబర్ నేరాల బాధితులకు సకాలంలో న్యాయం అందించడంతో పాటు పోలీసు సేవలను మరింత పారదర్శకంగా, ప్రజలకు చేరువగా తీసుకెళ్లవచ్చని, తద్వారా పోలీసు శాఖపై ప్రజల విశ్వాసం మరింత బలోపేతం అవుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు అడుగులు వేయాలి




ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రైతులకు ఆదర్శంగా నా 12 ఎకరాల వరి సాగును నిలిపివేసి ఆయిల్ ఫామ్ సాగు ప్రారంభించాను. రాష్ట్రంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులు సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లాలోని తన సొంత వ్యవసాయ క్షేత్రంలో వరి సాగు చేస్తున్న 12 ఎకరాల భూమిలో వరి పంటను నిలిపివేసి ఆయిల్ ఫామ్ సాగును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రైతులకు కేవలం సూచనలు ఇవ్వడం మాత్రమే కాకుండా, తానే ఆచరించి చూపాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, రాష్ట్రంలో భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వినియోగం తగ్గింపు, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తోందన్నారు. ముఖ్యంగా ఆయిల్ ఫామ్ వంటి వాణిజ్య పంటలకు భవిష్యత్తులో మంచి మార్కెట్‌తో పాటు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని వివరించారు. ప్రస్తుతం వరి సాగులో సాగునీటి వినియోగం అధికంగా ఉండటంతో పాటు ఉత్పత్తి వ్యయం కూడా పెరుగుతోందని, మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులు నీటిని ఆదా చేసే పంటల సాగుపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా దీర్ఘకాలికంగా అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా రైతులకు శాస్త్రీయ సలహాలు అందిస్తూ ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చేందుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సాంకేతిక సహకారం అందిస్తోందన్నారు. రైతులు ప్రభుత్వ సూచనలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని ఆకాంక్షించారు. రైతుల్లో విశ్వాసం పెంపొందించడమే తన లక్ష్యమని, అందుకే ముందుగా తన వ్యవసాయ క్షేత్రంలోనే పంట మార్పు చేపట్టానని షబ్బీర్ అలీ గారు తెలిపారు. రైతులు కూడా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు మరియు నాయకులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ అందరూ జర్నలిస్టులదే

**అన్ని జర్నలిస్టు సంఘాలకు సమాన అవకాశాలు కల్పించాలి.**

**కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (హెచ్-143) వినతి.**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు సమానంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (హెచ్-143) వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలోజిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేములవాడ ప్రెస్ క్లబ్ భవనం ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ప్రభుత్వ నిధులతో నిర్మించబడిన జర్నలిస్టుల అందరి ఆస్తి అని పేర్కొన్నారు. ఈ భవనం ఏ ఒక్క జర్నలిస్టు సంఘానికి మాత్రమే పరిమితం కాకుండా,వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలు, సమావేశాలు,శిక్షణా కార్యక్రమాలు,సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ కోసం ఏర్పాటు చేయబడిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏ ఒక్క సంఘానికే పరిమితం చేయకుండా, గుర్తింపు పొందిన వేములవాడ ప్రాంతంలోని అన్ని జర్నలిస్టు సంఘాల సభ్యులు ఎలాంటి వివక్ష లేకుండా వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.జర్నలిస్టుల ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, సమానత్వం, వివక్ష రహిత విధానం అమలయ్యేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే (హెచ్-143) విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులు జితేందర్, ఉపాధ్యక్షులు సిహెచ్.దేవరాజు, విష్ణు, జబ్బార్, పంపరి నాగరాజు,ఫాహద్, జిల్లా రమేష్, కముటాల విజయ్, చౌటుపల్లి వెంకటేష్, షబ్బీర్, ఇమ్రాన్, అజర్ లు పాల్గొన్నారు.



# శ్రీ రాజరాజేశ్వర స్వామి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.11 లక్షల విరాళం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదాన ట్రస్టుకు హనుమకొండ జిల్లా పరకాలకు చెందిన శ్రీ చంద్రమౌళి -- శ్రీమతి కమల దంపతులు రూ.11 లక్షల విరాళాన్ని అందజేశారు.దేవస్థానం పీఆర్వో కార్యాలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎల్. రమాదేవి కి వారు చెక్కు రూపంలో విరాళాన్ని అందించారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేదపండితులు వారికి స్వామివారి శేషవస్త్రం, లడ్డు ప్రసాదం అందించి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రోటోకాల్ అధికారి అశోక్ కుమార్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు."అన్నదానం మహాదానం" అనే సనాతన ధర్మ సూత్రాన్ని ఆచరిస్తూ నిత్యాన్నదాన ట్రస్టుకు ఉదారంగా విరాళం అందించిన దాతలను ఆలయ అధికారులు అభినందించి, స్వామివారి అనుగ్రహం వారికి, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



# ప్రభుత్వ బడిపై నమ్మకంతో కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచిన కానిస్టేబుల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంపొందించాలంటే ముందుగా తామే ఆదర్శంగా ఉండాలని భావించిన ఓ పోలీస్ కానిస్టేబుల్ తన కుమారున్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బక్కనోళ్ళ రవి తన కుమారుడు బక్కనోళ్ల పృథ్వీక్‌ను తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మూడవ తరగతిలో సోమవారం చేర్పించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మెరుగైన మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని నమ్మి ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన తాను ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విశ్వాసం ఉంచడం ద్వారా సమాజానికి సానుకూల సందేశం ఇవ్వాలనేదే తన ఉద్దేశమని చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రవి కుటుంబాన్ని అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించేందుకు తల్లిదండ్రులు ముందుకు రావాలని, కానిస్టేబుల్ రవి తీసుకున్న నిర్ణయం మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.




# మీరు రోడ్లకు మంజూరు ఇచ్చి.. హై లెవెల్ వంతెనలకు ప్రచారం చేసుకుంటున్నారు

## మభ్యపెట్టడం కాంగ్రెస్ కే చెల్లుబాటు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

4 హై లెవెల్ వంతెనలకు బిఆర్ఎస్ పార్టీ హాయంలో 52 కోట్ల నిధులను మంజూరు చేశాం...మీరిచ్చిన నిధులకు మేము ఇచ్చిన నిధులకు పొంతన లేదుకొనరావుపేట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్యరోడ్లకు నిదులిచ్చి హై లెవెల్ వంతెనలకు ఇచ్చామని ప్రజలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, నాయకులు మభ్యపెడుతున్నారని కోనరావుపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య మండిపడ్డారు. సోమవారం కొనరావుపేట మండల కేంద్రంలో వారు మీడియాతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాలుగు హై లెవెల్ వంతెనలకు జీవో నెంబర్ 457లో 52 కోట్ల రూపాయలను మంజూరు చేసి టెండర్ కు పిలిచిన క్రమంలో ప్రభుత్వం మారడం వల్ల.. 52 కోట్ల నిధుల మంజూరునీ... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం 10 కోట్లకే పరిమితం చేసి హై లెవెల్ వంతెన నిర్మాణాలు ఎలా 10కోట్లలో పూర్తి చేస్తారో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గారిని వారు ప్రశ్నించారు. సోషల్ మీడియాలో హై లెవెల్ వంతెన నిర్మాణాలకు విధులు మంజూరు చేశామని గొప్పలు చెప్పుకుంటూ పోస్టులు




పెట్టుకుంటున్నారు... మీరు నిధులు మంజూరు చేసింది రోడ్లకా లేక... హై లెవెల్ వంతెన నిర్మాణాలకా... అసలు వంతెన నిర్మాణాలకు ఎన్ని కోట్ల అవసరం ఉంటాయో తెలుసా మీకు...ప్రజలను మభ్యపెట్టి వచ్చే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో ఓట్ల కోసమే ఈ ప్రచారాలు చేస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని... ఇలాంటి తప్పుడు ప్రచారంతో మళ్లీ ప్రజలను మోసం చేయడం సరికాదని వారు విమర్శించారు.

# ఘనంగా ముగిసిన శ్రీ వేణుగోపాలస్వామి అధ్యయనోత్సవాలు

## వైభవంగా నిర్వహించిన శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత కళ్యాణోత్సవం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో లోకకళ్యాణార్థం జూలై 2 నుండి జూలై 6, 2026 వరకు నిర్వహించిన అధ్యయనోత్సవాలు మరియు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి కళ్యాణోత్సవం – – భక్తోత్సవం సోమవారం అత్యంత వైభవంగా ముగిశాయి.
ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం 6:30 గంటల నుంచి స్వామివారికి పంచోపనిషత్ మంత్రాలతో అభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4:05 గంటల నుంచి తొళ్లెర్కం, ద్రావిడ వేదపారాయణం, నీరాజనం, మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.సోమవారం ఉదయం 11:30 గంటలకు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి దివ్య కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, సదస్యం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి 8:30 గంటలకు ఏకాంత సేవతో ఐదు రోజుల ఉత్సవాలు సంపూర్ణంగా ముగిశాయి.ఈ దివ్య కళ్యాణ మహోత్సవానికి కన్యాదాతలుగా శ్రీ భాను ఆచార్య – శ్రీమతి క్రాంతి దంపతులు సేవలందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈఓ ఎల్. రమాదేవి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె వెంట ఏఈవో శ్రావణ్ కుమార్, పర్యవేక్షకులు నరేందర్, ఆలయ ఇన్‌చార్జి స్థానాచార్యులు, ఆలయ



అర్చకులు, వేదపండితులు, వైష్ణవ అర్చకులు పాల్గొన్నారు.అధిక సంఖ్యలో భక్తులు ఉత్సవాలకు హాజరై స్వామివారి దివ్య ఆశీస్సులు పొందారు. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కృషి.. జిల్లా పోలీసులకు రెయిన్ కోట్స్ పంపిణీ చేసిన ఎస్పీ మహేష్ బి. గితే.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ, వర్షాకాలంలో విధులు నిర్వహించే వారికి ఉపయోగపడే రెయిన్ కోట్స్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, ఐపీఎస్ సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేలా, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాదులోని డీజీపీ కార్యాలయం నుంచి మంజూరైన రెయిన్ కోట్స్‌ను అందజేసినట్లు తెలిపారు.పోలీసు సిబ్బంది సంక్షేమం జిల్లా పోలీసు శాఖకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న ఎస్పీ, విధి నిర్వహణకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. సిబ్బంది భద్రత, ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన వసతులను దశలవారీగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ (అడ్మిన్) సురేష్‌తో పాటు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# హుజురాబాద్ లో వనమహోత్సవం

హుజురాబాద్ టౌన్, జూలై 06 నీలగిరి వార్త:

హుజురాబాద్ పట్టణములో వనమహోత్సవము కార్యక్రమములో భాగముగా పట్టణము ఎంట్రన్స్ లోని కరీంనగర్ రోడ్ హనుమాన్ మోడ్రన్ రైస్ మిల్ వద్ద మొక్కలను నాటడము జరిగినది. మరియు 14 వ వార్డు లో ఆర్య క్షత్రియ సంఘ భవనము వద్ద కూడా మొక్కలను నాటడము జరిగినది. ఇట్టి వనమహోత్సవము కార్యక్రమములో మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీ సుహాసిని రోంటాల గారు, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీమతి జల కుమారి గారు, మునిసిపల్ కమీషనర్ శ్రీ బి. కిషన్ గారు, ఫారెస్ట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీమతి బి. లత గారు , సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ డి. కిరణ్ గారు, ఎన్విరాల్ మెంట్ ఇంజినీర్ శ్రీ పోలు వినయ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా వారికి బీసీ సాధికారిత సంఘం పక్షాన ఘన నివాళులు

## పొలాస నరేందర్- ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని,బడుగు బలహీనవర్గాల నేత అని,సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని వారి వర్ధంతి సందర్భంగా ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జీ పొలాస నరేందర్ మాట్లాడుతూ అన్నారు.
అణగారిన వర్గాల ఆశాజ్యోతని, భారతదేశ నిర్మాణంలో స్ఫూర్తి వంతమైన సేవలందించిన గొప్ప నేత బాబు జగ్జీవన్ రామ్ అని,కుల వివక్షను ఎదిరించి, దళితుల అభ్యున్నతికి, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడారని,కేంద్రంలో సమర్థవంతంగా వివిధ మంత్రి పదవులను ,ఉప ప్రధాని పదవిని నిర్వర్తించి, కార్మిక సంక్షేమ విధానాలకు పునాదులు వేసిన మహానుభావులని,హరిత విప్లవాన్ని విజయవంతంగా నడిపించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని వారి సేవలు మరువలేనివని వారి వర్ధంతి సందర్భంగా బీసీ సాధికారిత సంఘం పక్షాన రాష్ట్ర బీసీ నేత పొలాస నరేందర్ స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు.



# విదేశీ ఉద్యోగాల పేరుతో యువకులను మోసం చేసిన అంతర్‌జిల్లా మోసగాడు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి డిఎస్పి యస్ మధుసూదన్ వెల్లడి మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని మైసమ్మ చెరువు తండాకు చెందిన ఫిర్యాదుదారుడు బుక్యా నరేష్‌తో పాటు ఆయన స్నేహితులకు రష్యాలో వర్క్ పర్మిట్ వీసాలు ఇప్పిస్తామని నమ్మబలికి, వీసా ప్రాసెసింగ్ పేరుతో మొత్తం రూ.9,37,000/- వసూలు చేసి, అనంతరం అసలైన వర్క్ పర్మిట్ వీసాలు ఇప్పించకుండా నకిలీ వర్క్ పర్మిట్ వీసాలు అందజేసి, బాధితుల పాస్‌పోర్టులను తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు, ప్రధాన నిందితుడు గలేటి వెంకటయ్య, వెంకటేష్. వెంకట్‌తో పాటు అతని సహచరులు ఇద్దరిపై మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ ఆదేశాల మేరకు, కారెడ్డి డీఎస్పీ పర్యవేక్షణలో, కామారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, మాచారెడ్డి ఎస్‌ఐ అనిల్ మరియు సిబ్బందితో సాంకేతిక ఆధారాలు, బ్యాంకు మరియు డిజిటల్ ఆర్థిక లావాదేవీలు, ఇతర సమాచారాన్ని విశ్లేషిస్తూ కేసును శాస్త్రీయంగా దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా 06-07-2026న మాచారెడ్డి పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా ప్రధాన నిందితుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా, తన సహచరులతో కలిసి విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి బాధితుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసి, అనంతరం నకిలీ వర్క్ పర్మిట్ వీసాలు అందజేసి వారి పాస్‌పోర్టులను తమ వద్దే ఉంచుకుని మోసానికి పాల్పడినట్లు అంగీకరించాడు. నిందితుడి స్వచ్ఛంద ప్రకటన ఆధారంగా అతని వద్ద నుంచి రూ.45,00/- నగదు, బాధితులైన భుక్యా జితేందర్, గుగులోత్ సురేష్, మలోత్ నితిన్‌లకు చెందిన మూడు భారతీయ పాస్‌పోర్టులు, ఒక మొబైల్ ఫోన్, అలాగే మోసం ద్వారా సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేసిన హీరో ప్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో మరో బాధితుడు బుక్యా నరేష్‌కు చెందిన పాస్‌పోర్టు సహ నిందితుడు వద్ద ఉన్నట్లు నిందితుడు వెల్లడించాడు. పరారీలో ఉన్న





సహ నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. ప్రధాన నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపర్చడం జరుగుతుంది అని డిఎస్పి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపీఎస్ మాట్లాడుతూ, విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పే వ్యక్తులు లేదా అనధికారిక మధ్యవర్తులను మ్మి డబ్బులు చెల్లించవద్దని ప్రజలకు సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల ద్వారానే దరఖాస్తు చేసుకోవాలని, విదేశీ ఉద్యోగాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా లేదా అనుమానాస్పదంగా వ్యవహరించినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పి తెలిపారు.

# ఎల్‌ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన మంగళపల్లి శిరీష అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..
నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 4,50,000 రూపాయల విలువ గల ఎల్‌ఓసి ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బండె రోజా అనారోగ్య సమస్య ఉండడంతో ఎల్‌ఓసి 2,50,000 ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేయడం జరిగింది...ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చ్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి






VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.8532/CMRF-LOC/2026, Dated:30-06-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Bandela Roja,
C/O Prashanth,
H.No.3-191, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# సిడిపిఓ ఆధ్వర్యంలో (విహెచ్ ఎస్‌ఎన్డి) రత్నాలపల్లి రాజలింగంపేట అంగన్వాడి కేంద్రాలలో పోషణ ఆరోగ్యదినం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జగిత్యాల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని భీమారం మండలం మేడిపల్లి సెక్టార్ పరిధిలో గల రత్నాలపల్లి రాజలింగంపేటఅంగన్వాడి కేంద్రాలలో పోషణ ఆరోగ్య దినం గౌరవ సర్పంచ్ గాజోజి చారి ఆధ్వర్యంలో సీడీపీఓ,సూపర్వైజర్ గారు కలిపి పోషణ ఆరోగ్య దినోత్సవం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్షాల కారణంగా కొత్త నీరు రావడంతో దోమలు ఈగలు ఎక్కువగా చేరుతాయి కావున పరిసరాలు పరిశుభ్రత ఉంచాలని తల్లులకు పిలుపునిచ్చారు. పిల్లలకు సమయానకూలంగా టీకాలు వేయించాలని తెలిపారు. మంచి పౌష్టికాహారం తీసుకోవాలని మంచి ఆహారంతోనే తల్లులు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని కుటుంబ ఆరోగ్యమే దేశ సౌభాగ్యం అని సిడిపిఓ జయప్రద మేడం తెలియజేశారు. 3-6 సంవత్సరాల పిల్లలు అంగన్వాడి కేంద్రానికి రావాలి ఇక్కడ నేర్చుకునే విద్య వలన పిల్లలు మానసిక, శారీరక, భావోద్వేగంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు.తర్వాత పిల్లలకు అక్షరాభ్యాసం చేయడం,యూనిఫాం సర్పంచ్ గారిచే పంపిణీ చేయడం జరిగింది.బాలామృతం, ఎగ్స్ టి.హెచ్.ఆర్ పంపిణీ చేయడం జరిగినది. పసునురు, మోతుకురావుపేట గ్రామాలలో గల అంగన్వాడి కేంద్రాలను సిడిపిఓ సూపర్వైజర్స్ తో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సర్పంచ్ గాజోజి చారి, ఉప సర్పంచ్ నేరేళ్ల సంజన ఐసిడిఎస్ సీడీపీఓ జయప్రద సూపర్వైజర్స్ షైనీ మాధ్యూ, భాగ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ మమత,వనజ, కవిత, లక్ష్మీ,ఆయాలు , తల్లులు, పిల్లలు, పెద్దలు తదితరులు

# దాతల సహకారంతో 1913 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ

## మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1913 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున టీటీడీ ధర్మశాల రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా సోమవారం సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలన్న సంకల్పం జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు అలాగే దేశాయిపేట సాయి గణేష్ జయంతి సందర్భంగా ఈశ్వర గారి అభిలాష్ సాగరిక శాశ్వతదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సగ్గు రాహుల్ పసుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు







# యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి:

**రామడుగు మండల తహసీల్దార్ దాసరి రాజమల్లు**

**రామడుగు: నీలగిరి వార్త :**

దేశ ఔన్నత్యాన్ని నలు దిశల చాటి చెప్పిన యువకిశోరం స్వామి వివేకానంద అని యువత ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుట కొరకు సాధన చేయాలి అని రామడుగు మండల తహసిల్దార్ దాసరి రాజమల్లు పేర్కొన్నారు.జాతియ యువజన అవార్డు గ్రహిత అలువాల విష్ణు ఆధ్వర్యంలో శనివారం రామడుగు మండలం వెదిరే ఎక్స్ రోడ్ వద్ద స్వామి వివేకానంద వర్ధంతిని పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి ప్రజాప్రతి నిధులు అధికారులు యువకులు ప్రజలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .అనంతరం తహసి ల్దార్ దాసరి రాజమల్లు మాట్లాడుతూ యువత సన్మార్గంలో ప్రయాణించాలని వారు కోరారు. స్వామి వివేకానందుడు కేవలం కొన్ని సంవత్సరాలు మాత్రమే బ్రతికిన ఆయనను నేడు మనం కూడా ఆదర్శంగా తీసుకుంటున్నామంటే కారణం ఆయన యొక్క దార్శనికతనే ముఖ్య కారణమని వారు అన్నారు. సర్పంచుల సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్పుల అంజనీ ప్రసాద్ రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజీ హరీష్ లు మాట్లాడుతూ విశ్వమంతా ఆధ్యాత్మిక వివేకానంద చేరపలేని జ్ఞానపున్నందా విశ్వమంతా భారతీయ విలువల పంట




వ్యక్తిత్వ వికాస ఋషి వివేకానంద పడి లేచే కెరటాన్ని ఆదర్శంగా చూడమని మందలో ఒక్కడివి కాక వందలో ఒకరివి కమ్మని అన్నారు. ప్రభుత్వం స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిం చే విధంగా గౌరవ ఎమ్మెల్యే గారి దృష్టికి మరియు మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తామని వారు తెలిపారు.జిల్లా యువజన సంఘాల సమితి అధ్యక్షులు రేవెల్లి గ్రామ సర్పంచ్ బంధరపు అజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వ్యక్తిత్వం కోల్పోతే సర్వస్వం కోల్పోతామని అన్నార్థులు అనాధలు అవనిపై ఉండద్దని ఈ భూవిపై ఆకలితో కుక్క కూడా చావద్దని ఇనుప కండరాలు ఉక్కు నరాలు ఉన్న యువకులని వజ్రమంటి మనసు ఉన్న భరతమాత పుత్రులు ఈ దేశ తలరాతను మారుస్తానన్న స్వామి వివేకానంద ఆలోచనలతో నేటి యువత ముందుకు సాగాలని వారు అన్నారు.జాతీయ యువజన అవార్డు గ్రహీత అలువాల వి ష్ణు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి తెలంగాణకు నూతన యువజన విధానాన్ని ప్రకటించి యువజన సంఘాల బలోపేతానికి కృషి చేస్తూ స్వామి వివేకానంద జయంతి వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శనిగరపు అంజన్ కుమార్ ఎంపీడీవో సంగీ రాజేశ్వరి ఏపీఎం జ్యోతి ఉప సర్పంచులు రాజిరెడ్డి కటకం మనీష్ పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ పంచాయతీ కారోబార్ పన్యాల అశోక్ రెడ్డి వివిధ పార్టీల నాయకులు కొడిమ్యాల రాజేశం నేరెళ్ల మారుతి గౌడ్ యువజన సంఘాల నాయకులు కొలిపాక కమలాకర్ అలువాల శంకర్ జవ్వాజి అజయ్ కొల్లూరి అనిల్ కిరణ్ తేజ కోలిపాక ప్రవీణ్ గడ్డం అంజయ్య నల్ల శ్రీనివాస్ కె.కమలాకర్ కొలిపాక కార్తీక్ దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.